తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
01 సెప్టెంబర్ 2026
పేజీలు : 8



# నల్లగొండ హై టెన్షన్..

## బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ బాహాబాహీ?

**నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 31,(జనం సాక్షి):** నల్లగొండ జిల్లా కేంద్రంలో బీజేపీ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ లు మధ్య చిచ్చు రాజుకుంది.హైదరాబాద్ లోని బీజేపీ ప్రధాన కార్యాలయం మీద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడులు చేశారు.ఇదే విషయమై నల్లగొండ బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి తన కార్యకర్తలతో నల్లగొండ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.అలాగే పార్టీ కార్యాలయం పై టమాటాల తో కోడిగుడ్ల తో దాడులు చేశారు.అలాగే వారికి హెచ్చరిక లు చేస్తూ బీజేపీ కార్యాలయాల జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు తగులబెడుతాం అన్నారు .అ తరువాత కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తూ బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటి పై దాడులు చేశారు ఇంట్లో ఉన్న ఫర్నిచర్ ధ్వంసం చేశారు తరువాత బీజేపీ కార్యాలయం పై కూడా దాడికి యత్నించారు.పెద్ద ఎత్తున చేరుకున్న పోలీసులు దాడులను అదుపులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు.మొత్తానికి కాంగ్రెస్ పార్టీ వర్సెస్ బీజేపీ పార్టీ అనే విధంగా హై టెన్షన్ వాతావరణం నల్లగొండలో నెలకొంది.బీజేపీ కార్యాలయం వద్ద పోలీసులు భారీగా మోహరించి బీజేపీ అధ్యక్షుడు ని అదుపులోకి తీసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు అని సమాచారం.









## స్వగ్రామంలో శిరీష కు అంత్యక్రియలు

### శిరీష పాడే మోసిన ఎమ్మెల్యే జారే

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 31 (జనంసాక్షి):** హైదరాబాదులో దారుణ హత్యకు గురైన ఊకే శిరీష అమృతదేహానికి సోమవారం సొంత గ్రామమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని చౌటిగూడెం గ్రామంలో కుటుంబ సభ్యులు,గ్రామస్తుల రోదనల మధ్య అంత్యక్రియలు పూర్తయ్యాయి.శిరీష దారుణ పరిస్థితిల్లో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత మృతదేహాన్ని ఆదివారం రాత్రి గ్రామానికి తీసుకొచ్చారు.అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రాత్రి నుంచి అంత్యక్రియలు పూర్తయ్యే వరకు దగ్గరుండి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు.మృతి చెందిన శిరీష పాడేను మోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిరీష మృతికి కారణమైన నిందితులకు చట్టం ప్రకారం శిక్ష పడటం ఖాయమని కుటుంబానికి ప్రభుత్వ పార్టీ పరంగా అన్ని విధాల ఆదుకొని సాయం అందిస్తానని భరోసా కల్పించారు. వార్తా లోపలి పేజీలో

## పేదల గడపకు సొంతింటి వెలుగు

○భువనగిరిలో 120 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల అందజేత..
○రూ.1,500 కోట్లతో అభివృద్ధి పనులు
○ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వార్తా లోపలి పేజీలో



## పొలంలో నెమలి.. అధికారులకు అప్పగింత

**గరిడేపల్లి,ఆగస్టు 31 (జనంసాక్షి):** గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక రైతు మామిడి వీరమల్లు కౌలు చేస్తున్న పొలంలో గాయాలతో ఎగరలేక నడుచుకుంటూ వస్తున్న జాతీయ పక్షి నెమలి కనిపించింది.నెమలిని గుర్తించిన రైతు వీరమల్లు దానికి ఎలాంటి హాని కలగకుండా రక్షించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో బీట్ ఆఫీసర్ సైదులు అక్కడికి చేరుకుని నెమలిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. నెమలిని రక్షించి అధికారులకు అప్పగించిన రైతు వీరమల్లును వార్తా లోపలి పేజీలో





## గౌడ సంక్షేమ భవన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, ఆగస్టు 31 (జనంసాక్షి)** ఈరోజు రఘునాథపాలెం సబ్ స్టేషన్ ఎదురుగా ఖమ్మం గౌడ సంఘానికి తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 30 గుంటల స్థలంలో 5 కోట్ల రూపాయలతో నిర్మించబోతున్న గౌడ సంక్షేమ భవన్ (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి వార్తా లోపలి పేజీలో

## కాంగ్రెస్ విఫల పాలనపై బీఆర్ఎస్ పోరుబాట

### ✧మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 31 (జనంసాక్షి)** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 2వ తేదీ నాటికి వెయ్యి రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన కార్యాచరణలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పోరుబాట నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని నామ విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు మద్దతు ధర, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, యూరియా కొరత, పంటల కొనుగోళ్లలో ఇబ్బందులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, మహిళలకు ఇచ్చిన హామీల అమలు వంటి అంశాలను నిరసన కార్యక్రమాల ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మందగించాయని నామ పేర్కొన్నారు. సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు పార్టీ ప్రకటించిన కార్యాచరణ వార్తా లోపలి పేజీలో

# కాంగ్రెస్ విఫల పాలనపై బీఆర్ఎస్ పోరుబాట

✧మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

ప్రకారం వివిధ స్థాయిల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2న తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై చార్జిషీట్ కార్యక్రమం, అలాగే నియోజకవర్గ కేంద్రాల్లో ఆరు గ్యారంటీలపై వైఫల్యాలను ఎండగట్టడం, 3న వ్యవసాయ విధ్వంసంపై నిరసన, 22ం నిషేధిత భూముల కోసం అర్బన్ ఏరియాల్లో ధర్నాలు, 4న వృద్ధులు, వికలాంగులు, మహిళలతో సదస్సులు, మహిళలకు రూ.2,500, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వని ప్రభుత్వానికి నిరసనగా వంటావార్పు, 5న విద్యార్థులు, యువతకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ కోసం నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అలాగే సెప్టెంబర్ 6న పల్లెల విధ్వంసం, పడకేసిన పారిశుధ్యంపై నిరసనగా గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు, 7న ప్రజావాణిలో జిల్లా, మండల కేంద్రాల్లో 420 హామీల అమలుపై వినతిపత్రాలు ఇవ్వాలని, 8న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు, ప్రెస్‌మీట్, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నామ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేలా పార్టీ శ్రేణులు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల స్థాయిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నామ కోరారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

## గౌడ సంక్షేమ భవన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి తుమ్మల

ఈరోజ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్, హస్తకళలు కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, వేర్హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, స్థంబాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వాళ్ళ దుర్గాప్రసాద్ ,జిల్లా గ్రాందాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా,మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు , ఖమ్మం నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, ప్రధాన కార్యదర్శి బొలగాని, శ్రీనివాసరావు గౌడ్, తెలంగాణ గౌడ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, ప్రధాన కార్యదర్శి మార్కం లింగయ్య గౌడ్ , మోకు దెబ్బ బండి నాగేశ్వర రావు గౌడ్ బిచ్చల తిరుమలరావు గౌడ్, బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్, ఊడుగు రమేష్ గౌడ్ , రడం సురేష్ గౌడ్ సంపేట ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల పట్టివేత : తొమ్మిది మంది అరెస్ట్

### 10,080 నగదు, 6 ఫోన్లు స్వాధీనం

**మాడుగులపల్లి ఆగస్టు 31( జనంసాక్షి):**
మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున పేకాటాడుతున్న తొమ్మిది మందిని మాడుగులపల్లి పోలీసులు పట్టుకున్నారు నమ్మదగిన సమాచారం మేరకు గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో పుట్టల అనిల్, దండం మధు, పుట్టా నాగరాజు, కోదాటి శేఖర్, కొండేటి సైదులు, బొంగరాల నరేష్, బొంగరాల చక్రపాణి, వంటెపాక వినయ్, పందిరి సతీష్‌లను అదుపులోకి తీసుకున్నారు నిందితుల వద్ద నుంచి ?10,080 నగదు, 6 మొబైల్ ఫోన్లు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.



## పొలంలో నెమలి.. అధికారులకు అప్పగింత

స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా వన్యప్రాణులు, పక్షులు గ్రామాల్లోకి వస్తే వాటిని ఇబ్బంది పెట్టకుండా అటవీశాఖ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుకుమార్,గోపి,శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి వివాహిత మృతి

**జనంసాక్షి, మిర్యాలగూడ :**



పురుగుల మందు తాగి మహిళ మృతి చెందిన ఘటన మిర్యాలగూడ మండలంలో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో లోని వెంకటాద్రిపాలెం గ్రామ పంచాయితీ దుర్గానగర్‌కు చెందిన కొమేర సైదమ్మ (39), భర్త గణేష్, కుటుంబ సమస్యల నేపథ్యంలో మనస్తాపానికి గురై ఆదివారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో ఆమె ఇంటి వద్ద పురుగుల మందు సేవించింది. విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ఆటోలో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించినప్పటికీ, చికిత్స పొందుతూ సుమారు రాత్రి 8 గంటల సమయంలో సైదమ్మ మృతి చెందినట్లు అయన తెలిపారు. మృతురాలి తల్లి పిట్టల జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఘటనకు గల పూర్తి కారణాలు, ఇతర అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు అయన తెలిపారు.

## ఖమ్మంలో సెప్టెంబర్ 6న జరిగే టి యు సి ఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి!

### టి యూ సి ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్

**కొత్తగూడెం క్రైమ్ , ఆగస్టు 31 (జనంసాక్షి):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోనీ కె జీ బి వి హాస్టల్ లో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ,) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ మాట్లాడుతూ కేజీబీవీ పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధహక్కులు చెల్లిస్తామని ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అతిగతి లేదన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకనగుణంగా ఈ కార్మికుల వేతనాలు లేవని ఆవేదన చెందారు. బాలికల విద్యాభివృద్ధి కోసం కాలేజీలు అప్గ్రేడ్ సంతోషించ తగిన విషయమే అయినప్పటికీ అందుకు అనుగుణంగా నాన్ టీచింగ్ వర్కర్స్ ను నియమించకపోవడం వల్ల ఉన్న వర్కర్స్ మీదనే అధిక పనిభారం పడుతుందని అన్నారు, కాంట్రాక్ట్ కార్మికులతో వెట్టి చాకిరి చూపిస్తూ వేతనాలు పెంచకపోవడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శ్రమ దోపిడీకి నిదర్శనం అన్నారు. గత సంవత్సరం కాలం క్రితం నియమించిన వారు పని చేస్తున్న వారందరికీ కొంత మందికి గత 18 నెలల గా పెండింగ్ ఉన్న వేతనాలు, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 6న ఖమ్మం లోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో టి యూ సి ఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నిర్వహిస్తున్నామని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాలు పెంచే విధంగా ప్రభుత్వంపై పోరాటా కర్తవ్యాలను చర్చించేందుకు కాంటాక్ట్ కార్మికులు జనరల్ కౌన్సిల్ ను, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీ యూ సి ఐ పాల్వంచ ఏరియా కమిటీ నాయకులు కుంజా భాస్కర్, కె జీ బి వి నాన్ టీచింగ్ వర్కర్స్ కుమారి, లక్ష్మి, శారద లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ తీరుపై ఉపాధ్యాయ సంఘాలు (జేఏసీ) ఆగ్రహం



- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యం
- ఎంఈఓ పై పలు ఆరోపణలు చేస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు

**టేకులపల్లి, ఆగస్టు 31(జనంసాక్షి):**
మండల విద్యాశాఖలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉపాధ్యాయ సంఘాల జేఏసీ టేకులపల్లి మండల కమిటీ ఆరోపించింది. మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) తీరుపై పలు ఆరోపణలు చేస్తూ జిల్లా ఉన్నతాధికారులకు సోమవారం ఫిర్యాదులు చేసింది. సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరించాలని, లేనిపక్షంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. మండలంలో ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో అధికారులు ఇష్టానుసారం గా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. యూడైస్ ప్లస్ (ఞఆమోఇ+)లో విద్యార్థుల సంఖ్య ఉన్నప్పటికీ కొన్ని పాఠశాలల విద్యార్థులను ఇతర పాఠశాలలకు తరలించే ప్రయత్నం చేయడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఎంపీయూపీ పాఠశాలల్లోని తెలుగు స్కూల్ అసిస్టెంట్లను ప్రాథమిక పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపే ప్రయత్నాలను తప్పుబట్టారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలను మూసి వేయకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల సర్దుబాటుకు ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను అధికారులు తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. మండలంలోని ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకాల్లోనూ అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆరోపణలు చేశారు. 2027 జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఇంటింటి గణనలో అప్పగించిన విధుల విషయంలోనూ సమస్యలు తలెత్తాయని, ఈ విషయాన్ని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకత్వం ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేసినట్లు తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఆడిట్ సందర్భంగా ప్రతి పాఠశాల హెచ్‌ఎంల నుంచి రూ.300 నుంచి రూ.500 వరకు వసూలు చేశారనే ఆరోపణలపై విచారణ జరిపి, వసూలు చేసిన మొత్తాన్ని వెంటనే తిరిగి చెల్లించాలని కోరారు. మహిళా ఉపాధ్యాయుల పట్ల ఎంఈఓ వ్యవహరి స్తున్న అనుచిత వైఖరిని తీవ్రంగా ఖండించారు. దూర ప్రాంతాల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయుల నుంచి, పాఠశాలకు ఆలస్యంగా వచ్చిన ఉపాధ్యాయుల నుంచి మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాలలను సందర్శించే సమయంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులను తన వెంట తీసుకెళ్లడం, వారిపై భోజనం తదితర ఖర్చుల భారం మోపడం వంటి చర్యలను కూడా జేఏసీ తప్పుబట్టింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉపాధ్యాయ సంఘాల సమావేశం నిర్వహించాలని, నిర్దేశించిన సమయానికి సమావేశం నిర్వహించకపోతే తదుపరి సమావేశం కూడా నిర్వహించకూడదని స్పష్టం చేశారు. పీఎంఆర్‌సీ (ఖఓఖీఅ) గ్రాంట్‌కు మూడేళ్లుగా గ్రాంట్ వివరాలు ఇవ్వకపోవడంపై కూడా డీఈఓ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ప్రత్యేకంగా మహిళా ఉపాధ్యాయుల పాఠశాలలకు వెళ్లే అంశంలో భద్రతా సమస్యలు ఉన్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యల న్నింటిపై రెండు రోజుల్లో ఏటీఆర్ (యఖీ) ఇవ్వాలని, లేనిపక్షంలో తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని టేకులపల్లి మండల ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఎంఈఓ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందజేసిన వారిలో జేఏసీ నాయకులు టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య కిషోర్ సింగ్, డి హరి కుమార్, టి లక్ష్మణ్, టి పి టి ఎఫ్ సంఘం నుండి బి రామరాజు,సమ్మయ్య, టి జి టి టి ఎఫ్ సంఘము నుండి బి ఫుల్ సింగ్, టీఎస్ టిటిఎఫ్ సంఘం నుండి ఏ వెంకట్రావు,శంకర్, ఏ టి ఏ సంఘము నుండి మోకాళ్ళ రవి, ఏటీఎఫ్ సంఘం నుండి కుంజ రామారావు, జి చందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ శివశంకర్ అవినీతిపై విచారణ జరపాలి



### మామూళ్ల మత్తులో కోదాడ పోలీసు వ్యవస్థ

### కోదాడలో వేధింపుల పర్వం కొనసాగుతుంది

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ( జనంసాక్షి):**
కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్ వ్యవహరిస్తున్న తీరుతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా ఓ మహిళకు జరిగిన అన్యాయానికి నిరసనగా చేపట్టిన కోదాడ బంద్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, సీఐ శివశంకర్ కోదాడకు వచ్చిన తర్వాత పట్టణంలో హింస, నేరాలు, దొంగతనాలు, సెటిల్మెంట్లు పెరిగాయని ఆరోపించారు. పోలీస్ స్టేషన్‌నే సెటిల్మెంట్ అడ్డాగా మారిందని తెలిపారు. పోలీసుల విధులు ప్రజలకు రక్షణ కల్పించడమే తప్ప భయభ్రాంతులకు గురిచేయడం కాదని పేర్కొన్నారు.. శివశంకర్ గతంలో ఎక్కడ విధులు నిర్వహించినా వేధింపులు, బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయని మల్లయ్య యాదవ్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో ఆయన వేధింపులు తట్టుకోలేక రమావత్ రమేష్ నాయక్ అనే గిరిజనుడు ఆత్మహత్య చేసుకున్నాడని, ఆ ఘటనకు శివశంకర్ కారణమని మృతుడి భార్య బహిరంగంగా ఆరోపించిందని పేర్కొన్నారు.అలాగే, ఇటీవల ఆగస్టు 17న హిజ్రాను గౌరవించడం కాకుండా వారిపై దురుసుగా ప్రవర్తించి, జుట్టు పట్టుకుని రోడ్డుపై ఈడ్చుకెళ్లిన ఘటనకు సంబంధించి కూడా సీఐ శివశంకర్‌పై తీవ్ర ఆరోపణలు వచ్చాయని అన్నారు. అలాగే నలంద రోడ్డులో ఓ గిరిజన మహిళకు సంబంధించిన ఘటనలో ఆమె కుటుంబం తీవ్రంగా నష్టపోయిందని, 30 సంవత్సరాలుగా భర్త లేకుండా పిల్లలను పోషించుకుంటూ జీవిస్తున్న ఆ మహిళను వేధింపులకు గురిచేసి రోడ్డుపాలు చేశారని ఆయన ఆరోపించారు. ఐదు నెలల పసికందును తల్లి నుంచి వేరు చేసి, తల్లిని నిర్బంధించడం వల్ల చిన్నారికి పాలు కూడా అందని పరిస్థితి ఏర్పడడానికి కారణం ఈ ఇన్స్పెక్టర్ కాదా అని అన్నారు.అదేవిధంగా 150 కిలోల గంజాయి పట్టుబడిన ఘటనకు సంబంధించి కూడా పలు అనుమానాలు ఉన్నాయని, కొంతమంది వ్యక్తులతో కలిసి గంజాయి విక్రయించి డబ్బులు దోచుకున్నారనే ఆరోపణలు ఉన్నాయని, ఈ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. సీఐపై ఇన్ని ఆరోపణలు వస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ఆయనను ఎందుకు వెనుకేసుకొస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని మల్లయ్య యాదవ్ ప్రశ్నించారు. కోదాడలో రాజకీయ ఆధిపత్యం కోసం సామాన్య ప్రజలను వేధించే పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. వ్యాపారస్తులు పరస్పరం మాట్లాడుకుని ఒక ఒప్పందానికి వచ్చి చెక్కులు రాసుకున్న సందర్భంలో కూడా ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరించి కేసులు పెట్టించారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనల్లో పలువురిని బలిచేశారని ఆరోపించారు. తాను సీఐ శివశంకర్‌పై చేసిన ప్రతి ఆరోపణను ఆధారాలతో రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నానని మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. పోలీస్ అధికారిగా ఉండి అధికార పార్టీ తరపున "ఆ గట్టున ఉంటావా? ఈ గట్టున ఉంటావా? అమ్మతో మాట్లాడమంటావా?" అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారనీ, సోషల్ మీడియాలో వార్తలు, రిపోర్టులు చేసినందుకు ఉపేందర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసి రోజుల తరబడి పోలీస్ స్టేషన్‌లో ఉంచాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఉపేందర్ గతంలో కౌన్సిలర్‌గా పోటీ చేసి కేవలం 16 ఓట్ల తేడాతో ఓడిపోయిన వ్యక్తి మాత్రమేనని, ఆయనను దొంగలా చిత్రీకరించడం సరికాదన్నారు. ఫిర్యాదు చేసిన మరుసటి రోజే హైదరాబాద్ నుంచి పోలీసు బలగాలతో తీసుకురావడమేంటని , ఇంత నిజాయితీగా వీళ్ళు కేసులు చేసే వాళ్ళైతే తాను కూడా సీఐ శివశంకర్‌పై ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు డీజీపీ, ఎస్పీ ఎందుకు చర్యలు తీసుకోలేదని, డీఎస్పీ ఎందుకు సీఐని సమర్థిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. దుర్గాపురం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడంతో పాటు పలువురు గాయపడిన ఘటనకు కారణం ఈ కోదాడ పోలీసులేనని మండిపడ్డారు.పోలీసు వ్యవస్థ 'మామూళ్ల మత్తులో' నిద్రపోతోందని, ఆ పరిస్థితి కారణంగా పేదలు, సామాన్య ప్రజలపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని మల్లయ్య యాదవ్ విమర్శించారు. వ్యాపారులు, రియల్టర్లు, లిక్కర్ వ్యాపారస్తులను మామూళ్ల కోసం వేధిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, కోదాడలో జరుగుతున్న అక్రమ వ్యాపారాలకు కొంతమంది మధ్యవర్తుల ద్వారా నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై కూడా విచారణ జరపాలని కోరారు.
ఈ కోదాడ పట్టణంలో జరుగుతున్న ఆకృత్యాలు ఆపే వరకు ఇప్పటికే అనేక కేసులో నేరచరిత్ర ఉన్న ఈ శివశంకర్ డిస్మిస్ చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన కోదాడలో ప్రశాంతత నెలకొల్పడానికి మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై తదుపరి దశలో సెప్టెంబర్ 2వ తేదీన కోదాడ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గ ప్రకటించారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.



## అనుమతి లేకుండా ప్రభుత్వ వాటర్ ట్యాంక్ కూల్చివేత

### అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గండ్రవానిగూడెం ప్రజలు




**మాడుగులపల్లి ఆగస్టు 31 (జనంసాక్షి):**
ప్రభుత్వ నిధులతో ప్రజల తాగునీటి అవసరాల కోసం నిర్మించిన ఆస్తిని రాత్రికి రాత్రే నేలమట్టం చేసిన ఘాతుకం మాడుగులపల్లి మండలం గండ్రవానిగూడెంలో వెలుగు చూసింది గత కొన్నేళ్లుగా ప్రజలకు నీరందించిన వాటర్ ట్యాంక్‌ను గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండానే కూల్చివేయడంపై స్థానికులు తీవ్రగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజాధనంతో కట్టిన నిర్మాణాన్నీ, అధికారుల అనుమతి లేకుండా కూల్చివేసే ధైర్యం ఎవరిచ్చారంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు అసలు ఈ ట్యాంక్‌ను ఎందుకు నేలమట్టం చేశారు? దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎవరు? పంచాయతీ అధికారులకు తెలియకుండానే ఇదంతా జరిగిందా లేక తెలిసి మౌనం పాటిస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అధికారులు వెంటనే నిద్రమత్తు వదిలి స్పందించి, అనుమతి లేకుండా ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వెంటనే ప్రత్యామ్నాయ నీటి వసతి కల్పించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్‌లో తగిన గుర్తింపు..

కోదాడ( జనం సాక్షి):
?సూర్యాపేట జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాంపాటి శ్రీనివాస్‌ను సోమవారం కోదాడ పట్టణంలోని అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి సుదీర్ఘకాలంగా విశేష సేవలందించిన కాంపాటి శ్రీనివాస్ సేవలను గుర్తించి ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్సీ, ఎస్టీ బాధితులకు చట్టప్రకారం సకాలంలో న్యాయం జరిగేలా, పునరావాస చర్యలు సక్రమంగా అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలలో అవినీతికి తావులేకుండా కమిటీ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, బార్ అసోసియేషన్ నాయకుడు గాలి శ్రీనివాస్ నాయుడు, పాస్టర్ యెషయా, నాయకులు ఖాజా గౌడ్, ఎస్కే మునీర్, పిడతల శ్రీనివాస్, బరపటి కోటేశ్వరరావు, పాలడుగు సంజీవ్, గంధం జాని, కాంపాటి రామకృష్ణ, గజ్జి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డ్ కి ఎంపికైన యేకుల సురేష్

**కొండ మల్లేపల్లి, ఆగస్ట్ 31 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన సమాజ సేవకుడు, బహుజన నాయకులు, సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యేకుల సురేష్ ప్రతిష్టాత్మక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం వేదికగా అకాడమి జాతీయ కమిటీ యేకుల సురేష్‌కు అధికారిక ఎంపిక పత్రాన్ని మరియు పూలగుచ్ఛాన్ని అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపింది. నల్గొండ జిల్లాకు చెందిన యేకుల సురేష్ ఎన్నో ఉన్నత విద్యలను అభ్యసించారు. గ్రాడ్యుయేషన్ తర్వాత న్యాయశాస్త్రంలో ఎల్.ఎల్.బి పూర్తి చేసిన యేకుల సురేష్, విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత పట్ల చైతన్య స్ఫూర్తితో పనిచేస్తూ పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాల భావజాల వ్యాప్తికి కృషి చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ ద్వారా నల్గొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న యేకుల సురేష్, అంబేద్కర్ బోధించిన లక్ష్య సాధనకు విద్యే మూలం అనే మార్గాన్ని నమ్మి ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. రాజ్యాంగం పౌరులకు అందించిన హక్కులు, విధులపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు సమతా సైనిక్ దళ్ వేదికగా, మరియు రాజ్యాంగ పరిరక్షణ నాయకులుగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. యేకుల సురేష్ అందిస్తున్న ఈ సేవా తత్పరతను పరిగణనలోకి తీసుకుని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కమిటీ ఆయనను ఈ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసింది. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 5వ తేదీన నిర్వహించబోయే 'బహుజన సాహిత్య అకాడమి తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్' వేడుకలో ఈ అవార్డును అధికారికంగా ప్రధానం చేయనున్నారు. దక్షిణాదిలోని ఆరు రాష్ట్రాల నుంచి సుమారు 500 మందికి పైగా మేధావులు, కవులు, రచయితలు మరియు ప్రతినిధులు హాజరయ్యే ఈ వైభవపేతమైన మహాసభలో యేకుల సురేష్‌ను ఘనంగా సత్కరించనున్నారు.యేకుల సురేష్ జాతీయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు సంఘాల నాయకులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.



# వంగపల్లిలో శాశ్వత బస్‌స్టాప్ ప్రారంభం

❑గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

❑రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో బస్సు సర్వీసు ప్రారంభం





**యాదగిరిగుట్ట, ఆగస్టు 31 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. గ్రామంలో ఏర్పాటు చేసిన శాశ్వత బస్‌స్టాప్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సు సర్వీసును కూడా ప్రారంభించి, స్వయంగా బస్సు నడిపారు.వంగపల్లి గ్రామంలో శాశ్వత బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరగా, వారి విజ్ఞప్తిని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో శాశ్వత బస్ స్టాప్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రజల అవసరాలు, సమస్యలను పరిష్కరించడమే ప్రజాప్రతినిధిగా తన ప్రధాన బాధ్యత అన్నారు. వంగపల్లి గ్రామ ప్రజలు చాలా కాలంగా కోరుతున్న బస్‌స్టాప్ ఏర్పాటు కావడం సంతోషంగా ఉందన్నారు. ఇకపై గ్రామ ప్రజలు బస్సుల కోసం ప్రధాన రహదారులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే బస్సు ఎక్కే అవకాశం కల్పించినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శాశ్వత బస్‌స్టాప్ ఏర్పాటు వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, రైతులు, వ్యాపారులు తదితరులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రజల కోరిక మేరకు బస్ సర్వీసును ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు.శాశ్వత బస్‌స్టాప్ ఏర్పాటు కావడంతో వంగపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. బస్‌స్టాప్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఎమ్మెల్యే చూపుతున్న చొరవను అభినందించారు.

# అల్లాడి సత్యనారాయణకు గౌరవ డాక్టరేట్

○ప్రదానం చేసిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ

○ గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకుంటున్న అల్లాడి సత్యనారాయణ




**పెన్ పహాడ్, ఆగస్టు 31 (జనంసాక్షి) :** సంఘ సేవ కార్యక్రమాలు సోషల్ సర్వీస్ లో, సమాజసేవలో అల్లాడి సత్యనారాయణ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ అందించిన గౌరవ డాక్టరేట్ను బొగ్గులకుంటలోని తెలంగాణ సరస్వత భవన్లో జరిగిన కార్యక్రమంలో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ వ్యవస్థాపకులు ఆకుల రమేష్, గూడూరు చెన్నారెడ్డి అందించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహీత, పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ నాయకులు, గూడెపుకుంట తండా ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ మాట్లాడుతూ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా తానుచేస్తున్న వృత్తికి న్యాయం చేస్తూ సంఘసేవ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, సోషల్ సర్వీస్ లో సమాజానికి సేవ చేస్తున్నందుకు సేవను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత అంకిత భావంతో సేవలందిస్తూ సమాజ అభివృద్ధికి పునరంకితం అవుతానని వెల్లడించారు. అనంతరం డాక్టరేట్ అవార్డు గ్రహీతకు పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, కార్యదర్శి తీగల నరేష్, మండల విద్యాధికారి నకరేకంటి రవి,క్రమశిక్షణ సంఘం సభ్యులు కందుకూరి శివ శంకర్,రాపర్తి వీరేష్, దండుగుల ఎల్లయ్య,మేకల రాజశేఖర్, గోదేశి దయాకర్ జిహెచ్ఎంలుచీకూరి అంజయ్య, ఎర్రంశెట్టి రవీందర్, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు నల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సంధ్యాల వినోద్ గారు, మండల కార్యవర్గ సభ్యులు, ఉద్యోగ సంక్షేమ సంఘంఅధ్యక్షులు బెల్లంకొండ రామూర్తి గౌడ్,ఉపాధ్యాయులు ఆత్మీయులు స్నేహితులు తదితరులు శుభాకాంక్షలు, తెలిపారు.

# పదవి విరమణ అనేది ఉద్యోగ జీవితానికి మాత్రమే

## గెజిటెడ్ హెడ్మాస్టర్, లింగారెడ్డి



నూతనకల్ ఆగస్టు 31
పదవి విరమణ అనేది ఉద్యోగ జీవితానికి మాత్రమే ముగింపని సేవాభావానికి కాదని అది నిరంతరం కొనసాగాలని మిర్యాల జిల్లా పరిషత్ పాఠశాల గిజిటెడ్ హెడ్మాస్టర్ ఈమ్మారెడ్డి లింగారెడ్డి అన్నారు సోమవారం నూతన కల్లు మండల పరిధిలోని మిర్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు మొహమ్మద్ సిద్ధిక్ పాషా పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పక ఉంటుందని అన్నారు, ఉపాధ్యాయ వృత్తి చేపట్టి గత 30 సంవత్సరాలుగా పనిచేస్తూ ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులను తయారుచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు, ప్రభుత్వ పాఠశాలగా ఉపాధ్యా యులుగా నిజాయితీగా పని చేస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగులుగా తీర్చి దిద్దాడని అన్నారు, పాఠశాలలో నెలకొన్న సమస్యలపై స్పందించే గుణం ఉందని అన్నారు, ఉపాధ్యాయ వృత్తి చేపట్టినప్పటి నుండి ఉద్యోగ విషయంలో ఎక్కడ రాజీ పడకుండా పదవీ విరమణ వరకు విద్యార్థుల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేశాడని ఆయన సేవలను కొనియాడారు, ఎందరో పేద విద్యార్థులకు విద్యాపరంగా సేవ చేసి వారిని అభివృద్ధిగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన కృషి మరువ లేనిది అన్నారు, అనంతరం పూలమాలతో శాలువాలతో సిద్ధిక్ పాషా దంపతులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనంతుల శ్రీనివాస్, అమ్మ పాఠశాల ఆదర్శ కమిటీ చైర్మన్ కనకటి కలమ్మ, ఉప సర్పంచ్ ఉష అవిలయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు కస్తూరి కిషన్ ప్రసాద్, రేపాక లింగయ్య, పుప్పాల వీరన్న, ఇరుగు సోమన్న, యాదగిరి, పి బిక్షం, ప్రైమరీ పాఠశాల హెడ్మాస్టర్ వెంకన్న, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ ఇంద్రపాటి ముత్యాలమ్మ 14వ వార్షికోత్సవం



**చండూరు, ఆగస్టు 31 (జనంసాక్షి)** చండూరు పట్టణ పరిధిలోని మునుగోడు రోడ్డులో కొలువై ఉన్న శ్రీ ఇంద్రపాటి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలు సెప్టెంబర్ 1, మంగళవారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. స్థానిక భక్తులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.నేడు ఉదయం 7:40 గంటలకు: వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శ్రీ మహాగణపతి పూజతో ఉత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమవుతాయి. అనంతరం అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, కుంకుమార్చనలు నిర్వహిస్తారు.మధ్యాహ్నం 12:30 గంటలకు: మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యంగా సమర్పించే బోనాల ఊరేగింపు, సమర్పణ కార్యక్రమం ఉంటుంది.మధ్యాహ్నం 1:00 గంటకు: ఆలయ ప్రాంగణంలో భక్తులకు మహా అన్నప్రసాద వితరణ ప్రారంభమవుతుంది.ఈ వార్షికోత్సవ అన్నదాన మహోత్సవానికి శ్రీ ముమ్మడి యాదగిరిచారి ? అనిత దంపతులు దాతలుగా వ్యవహరిస్తున్నారు. ఆలయంలో జరిగే ప్రధాన హోమాలు, పూజా క్రతువులను ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ చిరివెళ్లి హరికిషన్ శర్మ, బ్రహ్మశ్రీ చిరివెళ్లి ప్రవీణ్ శర్మ తమ పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ ఇంద్రపాటి ముత్యాలమ్మ అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# 17 అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు



**చింతపల్లి, ఆగస్టు 31(జనంసాక్షి)** చింతపల్లి మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 10 అంగన్వాడీ టీచర్, 7 అంగన్వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి అర్హత సాధించిన అభ్యర్థులకు సెప్టెంబర్ 3న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చింతపల్లి సీడీపీఓ సక్కుబాయి తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. నసర్లపల్లి-2, బాలాజీతండ, కిష్టరాంపల్లి-1, వర్కాల-1, ఎం.మల్లేపల్లి, సాయిరెడ్డిగూడెం, కురంపల్లి-2, కురంపల్లి-1, పీకే మల్లెపల్లి కేంద్రాల్లో 10 టీచర్ పోస్టులు, గాసిరాం తండ, దేన్య తండ, రెడ్డినాయక్ తండ, బాలాజీ తండ, దేవుల తండ, ఎర్రమట్టి తండ, ప్రశాంతిపురి తండ కేంద్రాల్లో 7 హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులకు సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటలకు దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే అభ్యర్థులకు కాల్ లెటర్లు అందజేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు కాల్ లెటర్‌లో సూచించిన వివరాలను పరిశీలించుకుని, అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయానికి ఇంటర్వ్యూకు హాజరు కావాలని సీడీపీఓ సూచించారు..

## ప్రభుత్వ ఐటిఐ/ఏ టి సి లో

# 3వ విడత వాక్-ఇన్ అడ్మిషన్లు

**- ప్రిన్సిపల్ ఎస్. వెంకటేశ్వరరావు**




**హుజూర్‌నగర్, ఆగస్టు 31 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఐటిఐ /ఏటిసి హుజూర్‌నగర్‌లో వివిధ ట్రేడుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి 29-08-2026 నుండి 05-09-2026 వరకు 3వ విడత వాక్-ఇన్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎస్. వెంకటేశ్వరరావు సోమవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు మాట్లాడుతూ అభ్యర్థులు ముందుగా లిలిలి.తిబితి.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని అనే వెబ్ సైట్ లో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోలేని అభ్యర్థులకు తమ కళాశాల నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఖాళీ సీట్ల లభ్యత, మెరిట్ ప్రతిపాదికన అదే రోజు అడ్మిషన్ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.అడ్మిషన్ కొరకు తీసుకురావాల్సిన పత్రాలు: పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్ (1బవి-10బిష్ట్ర), క్యాస్ట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు-03, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు, అభ్యర్థులు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల లోపు కళాశాలకు రావాలని సూచించారు. అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకు నచ్చిన ట్రేడ్‌లో అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 82475 06920, 84990 84414, 8247443682, 91602 84139 మొబైల్ నంబర్లను సంప్రదించవచ్చునని తెలిపారు.

# ఖమ్మం కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో భారీ ధర్నా

## ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి సర్వే నివేదికను సబ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజకు అందజేసిన సిపిఐ ( ఎం ) నేతలు





ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 31 (జనం సాక్షి): ఖమ్మం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, హాస్టళ్లు, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో సీపీఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వే నివేదికతో పాటు వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజకు అందజేశారు.సీపీఎం జిల్లా నాయకుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె వైద్యుడిని నియమించాలని, ఎంఆర్ఐ స్కానింగ్ సేవలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్యులను నియమించాలని కోరారు. ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో రోగులు వస్తున్నారని, పడకలు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆసుపత్రిని 1,000 పడకలకు అప్‌గ్రేడ్ చేసి అన్ని రకాల వైద్య పరీక్షలు, పరికరాలు, వైద్యులను అందుబాటులోకి తేవాలని కోరారు.ఖమ్మం నగరంలోని ప్రకాష్‌నగర్, గాంధీనగర్, సుందరయ్యనగర్ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా బల్లలు లేవని, ఉపాధ్యాయుల కొరతతో పాటు నాణ్యత లేని మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని ఆరోపించారు. ప్రకాష్‌నగర్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇద్దరు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాల ఆవరణను మెరక చేయాలని, ప్రభుత్వ పాఠశాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. గాంధీనగర్ పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులు నేలపై కూర్చుంటున్నారని, బల్లలు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.శ్రీనివాసనగర్ మినీ ప్రభుత్వ ఆసుపత్రిలో మరో 10 పడకలు ఏర్పాటు చేసి, అదనంగా ఒక వైద్యుడు, ఐదుగురు ఏఎన్ఎంలను నియమించాలని కోరారు. సుమారు 1.50 లక్షల మంది కార్మికులు నివసించే ప్రాంతంలో కొత్తగా 100 పడకల ఆసుపత్రిని నిర్మించాలని డిమాండ్ చేశారు.

**ఖమ్మం రూరల్‌లో సమస్యలు పరిష్కరించాలి**

ఖమ్మం రూరల్ మండలంలో విద్య, వైద్య వ్యవస్థలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. కొండాపురం హైస్కూల్‌కు ప్రహరీ నిర్మించి పీఈటీ పోస్టు భర్తీ చేయాలని, తల్లంపాడు హైస్కూల్‌లో తాగునీరు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పీఈటీ పోస్టు భర్తీ చేయాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని మరమ్మతు చేయాలని తెలిపారు.గొల్లపాడు హైస్కూల్‌లో తరగతి గదుల కొరత, ఆటస్థలం లేకపోవడం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎం.వి.పాలెం హైస్కూల్‌లో ఫిజిక్స్, ఇంగ్లిష్ ఉపాధ్యాయులను నియమించాలని, పొన్నెకల్లు ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతులకు ఇద్దరు ఉపాధ్యాయులే ఉన్నందున అదనపు ఉపాధ్యాయులను నియమించాలని తెలిపారు. ఎం.వి.పాలెం ఆసుపత్రిని 50 పడకలకు అప్‌గ్రేడ్ చేసి, ఆరెకోడు, కొండాపురం, తల్లంపాడు సబ్ సెంటర్లకు శాశ్వత వైద్యులను నియమించాలని డిమాండ్ చేశారు.ప్రాథమిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలంఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రాథమిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, డైనింగ్ హాళ్లు, ఆటస్థలాలు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. పల్లె దవాఖానాల్లో బీపీ, షుగర్ మందులు అందుబాటులో ఉంచాలని, ఖాళీగా ఉన్న ఏఎన్ఎం, ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఏదులాపురం హైస్కూల్‌లో ఫర్నిచర్, కంప్యూటర్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి హెచ్ఎం, జూనియర్ అసిస్టెంట్, ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఏదులాపురం మున్సిపాలిటీకి పీహెచ్‌సీ, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ఎస్సీ, బీసీ బాలుర, బాలికల హాస్టళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెం మండలంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను పునర్నిర్మించాలని, మూతపడిన పాఠశాలలను పునఃప్రారంభించాలని కోరారు. అంగన్‌వాడీ భవనాలను పూర్తి చేయడంతో పాటు హాస్టళ్లలో ట్యూటర్లను నియమించాలని తెలిపారు. పాతర్లపాడు పీహెచ్‌సీకి సొంత భవనం నిర్మించాలని, తిరుమలాయపాలెం ఆసుపత్రి భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు.నేలకొండపల్లి మండలంలో కమ్యూనిటీ ఆసుపత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేసి 24 గంటల వైద్య సేవలు, ఎక్స్‌రే, ఈసీజీ, కంటి వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. కూసుమంచి మండలంలో ఆసుపత్రి సామర్థ్యాన్ని పెంచి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

**వైద్య, విద్య రంగాల్లో ఖాళీలు భర్తీ చేయాలి**

కారేపల్లి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడంతో మరో ఆరు గదులు, ప్రహరీ నిర్మించాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఎస్సీ బాలుర హాస్టల్‌కు భవనం నిర్మించాలని, మోడల్ స్కూల్‌కు ప్రహరీ ఏర్పాటు చేయాలని కోరారు. 60 వేల జనాభా ఉన్న మండలంలోని ఆసుపత్రిని 30 పడకలకు అప్‌గ్రేడ్ చేసి అవసరమైన వైద్య, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని తెలిపారు.వైరా మండలంలో పాఠశాలల్లో యూనిఫారాలు, మరుగుదొడ్లు, తరగతి గదుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. గిరిజన సంక్షేమ విద్యా సంస్థల్లో నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. వైరా పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సులు, డెంటల్, ల్యాబ్, హోమియో వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు.కొణిజర్ల మండలంలో వైద్య, విద్య రంగాల్లో తీవ్ర నిర్లక్ష్యం నెలకొందని నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. మండల కేంద్రంలోని ఆసుపత్రిని 30 పడకలకు అప్‌గ్రేడ్ చేసి 24 గంటల వైద్య సేవలు అందించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెద్దగోపతి ఆసుపత్రిలో వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎం, స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసి, ప్రహరీ నిర్మించాలని కోరారు.

**నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు చేయాలి**

మధిర ఏరియా 100 పడకల ఆసుపత్రి దయనీయ స్థితిలో ఉందని నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. 52 మంది వైద్యుల పోస్టులకు కేవలం 15 మంది మాత్రమే పనిచేస్తున్నారని, 32 మంది నర్సుల పోస్టులకు 12 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. నాలుగు ఆపరేషన్ థియేటర్లలో ఒక్కటే పనిచేస్తోందని, గైనకాలజిస్టుల పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రసవాల కోసం రోగులను ఖమ్మం తరలిస్తున్నారని అన్నారు.ఆసుపత్రి నిర్మాణం, పరికరాల కోసం ప్రభుత్వం కేటాయించిన రూ.34 కోట్ల నిధులు దుర్వినియోగమైనట్లు ఆరోపిస్తూ, దీనిపై ఉన్నతస్థాయి ప్రత్యేక దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసి నిధుల వినియోగంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ల్యాబ్‌ను ఆధునీకరించి డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కోరారు.జిల్లా యంత్రాంగం స్పందించి విద్య, వైద్య రంగాల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు.ఈ ధర్నాలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, శీలం సత్యనారాయణరెడ్డి, తుమ్మ విష్ణు, షేక్ బషీర్, నందిపాటి మనోహర్, దుగ్గి కృష్ణ, భూక్యా శ్రీనివాస్, దొంగల తిరుపతిరావు, గొడవర్తి నాగేశ్వరరావు, నంద్ర ప్రసాద్, ఊరిడి సుదర్శన్‌రెడ్డి, కొమ్ము శ్రీను, పిన్నింటి రమ్య, ఎస్.కె. మీరా, మెరుగు రమణ, తాళ్లపల్లి కృష్ణ, జాజిరి శ్రీను, సుంకరి సుధాకర్, బంధం శీను, తోటకూరి రాజు, కె.వి.రెడ్డి, వడ్లమూడి నాగేశ్వరావు, నాగుల్ మీరా, రామలింగేశ్వరరావు, మాదాల వెంకటేశ్వరరావు, జాజిరి జ్యోతి, సత్తుపల్లి టౌన్ సెక్రటరీ రావు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి స్కీమ్‌ను రద్దు చేయాలి

## సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్‌కార్డులు పంపిన విద్యార్థులు,బీఆర్ఎస్వీ నాయకులు



**సూర్యాపేట (జనంసాక్షి):** శక్తి స్కీమ్ జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డులను పంపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు బంటు సందీప్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్న శక్తి స్కీమ్ ను వెంటనే రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని పోస్ట్‌కార్డుల ద్వారా కోరుమన్నారు.శక్తి స్కీమ్ వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల విద్య, భవిష్యత్ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.శక్తి స్కీమ్ వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు.విద్యార్థుల అభిప్రాయాలను పట్టించుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని, విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించే వరకు విద్యార్థుల తరపున ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు ఖమ్మంపాటి ఉదయ్, పడిదల నవనీత్,బొల్లం వినయ్, ఎలగబోయిన వంశీ, సాయి, చామకూరి మహేందర్, వెంకట్, అభి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 31 (జనంసాక్షి)** మహిళలు తమలోని సామర్థ్యాన్ని గమనించి, ఆత్మవిశ్వాసంతముందుకు సాగాలని పలువురు మహిళా వక్తలు పిలుపునిచ్చారు. జమాతే ఇస్లామి హింద్ సౌత్ శాఖ అధ్యక్షురాలు నాజియా తబ్బాసుమ్ అధ్యక్షతన జరిగిన మహిళా విద్యావేత్తల రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు మహిళా భక్తులు పాల్గొని ప్రసంగించారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖమ్మం అధ్యక్షురాలు అజిత, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్రమిన్, జాగృతి ఎన్జీవో మెంబర్ మాధవి, స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్, మెంటర్ సల్మా ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళల మధ్య అనుభవాల మార్పిడి, పరస్పర సహకారం, సమన్వయం ద్వారా మరిన్ని సామాజిక కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. మహిళలను ప్రేరేపించడం నాయకత్వ లక్షణాలను పెంపొందించడం వారి సామర్థ్యాలను సమాజ శ్రేయస్సుకు వినియోగించడం ద్వారా బలమైన, బాధ్యతాయుతమైన, అభివృద్ధి చెందిన సమాజా నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జమాతే ఇస్లామి హింద్ ఖమ్మం నగర శాఖ అధ్యక్షురాలు అస్మా అంజుమ్, జమాతే ఇస్లామి హింద్ ఖమ్మం పిఆర్ కన్వీనర్ హాజీరా మాట్లాడుత, మహమ్మద్ ప్రవక్త జీవితం మనందరికీ మార్గదర్శకమని, ఆయన ప్రజల పట్ల ఎంతో జాలి, కరుణ, ఆదరణ చూపించే వారని, ఆయన నోటి ద్వారా చేతల ద్వారా ఎప్పుడు ఏ ఒకరికి ఇబ్బంది కలిగించలేదని, మనం కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని మన జీవితాలను చక్కదిద్దుకోవాలని పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త ఒక కొడుకుగా, ఒక తండ్రిగా, ఒక సోదరుడుగా, ఆదర్శ దైవదాసుడిగా, గొప్ప పరిపాలకుడి గా, ఒక స్నేహితుడిగా, ఆయన ఆదర్శ జీవితం, జీవిత చరిత్ర తెలుసుకొని, ఆచరించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆయన ఆదర్శ భోధనాలు పాటిస్తే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సోదర భావం వెలసిల్లుతాయని తెలిపారు. కార్యక్రమంలో నార్త్ మహిళ విభాగం అధ్యక్షురాలు హుస్సేన్ బి, నసీమా, సురయ్య, అప్సర్, సాజీదా, మదిహా, రేష్మ , షాకిరా,మహిళా విద్యావేత్తలు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై మహిళ మృతి



పెనుబల్లి, ఆగస్టు 31 (జనం సాక్షి )
పెనుబల్లి మండల కేంద్రానికి చెందిన కట్టమొడి భారతమ్మ 60అనే మహిళ సోమవారం మధ్యాహ్నం పాముకాటుకు గురై మృతి చెందింది. భారతమ్మను త్రాసు పాము కరవడంతో వెంటనే అపస్మారక స్థితిలోకి చేరుకుంది. కుటుంబ సభ్యులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. భారతమ్మను కరిచిన పామును స్థానికులు ఇంట్లో వెతికి పట్టుకొని చంపివేశారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థికంగా ఆదుకున్న చల్లా తిరుమలరావు



కామేపల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి):
ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జానీ పాషా కుటుంబాన్ని ముచ్చెర్ల గ్రామానికి చెందిన చల్లా తిరుమలరావు సోమవారం పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసానిస్తూ, అత్యవసర సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కష్టకాలంలో తోటివారికి సాయపడటమే నిజమైన మానవత్వమని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాదేపల్లి నరసయ్య రేగల్ల రాము దాసరి శ్రీను కోల వెంకటేశ్వర్లు షేక్ శముషుదన్ పాయల వెంకటేశ్వర్లు షేక్ ఖాజా వరికోలు సైదులు. తదితరులు పాల్గొన్నారు.

## శిరీష కుటుంబానికి న్యాయం చేయాలి

### అన్నపురెడ్డిపల్లిలో ఆదివాసి యువత, ప్రజా సంఘాల క్యాండిల్ ర్యాలీ

### కోటి రూపాయల నష్టపరిహారం, కుటుంబ సభ్యుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి)
ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన శిరీష ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మండల వ్యాప్తంగా ఉన్న ఆదివాసి యువత, ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు ఏకమై స్వచ్ఛందంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. శిరీషకు న్యాయం చేయాలని, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం అన్నపురెడ్డిపల్లిలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా శిరీష కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ శిరీష మృతికి బాధ్యులైన వారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి నష్టపరిహారం అందించాలని, కుటుంబంలో అర్హత కలిగిన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.
కార్యక్రమంలో తుడుం దెబ్బ అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షుడు కుంజ వెంకటేష్ దొర, మర్రిగూడెం సర్పంచ్ కొండ్రు సృజన, కొండ్రు రత్నం బాబు, సున్నం సుధాకర్, సున్నం వెంకటేష్, చింత నరసింహ, వీరపైన నాగేశ్వరరావు, గాలం రాంబాబు, ఎంపీటీసీ బలూరు కృష్ణారెడ్డి, బాణావత్ భీముడు, యాదల వెంకన్న, పరస వెంకట్, ఇనుపనూరు రాంబాబు, గాదె సత్యం, టీడీపీ మండల అధ్యక్షుడు పానుగంటి రామారావుతో పాటు ఆదివాసి యువత, ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## బోనస్ విత్తనాల ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం

### ●రాజపురంలో 65 మంది రైతుల నమోదు

### ●రైతులు రైతు వేదికలను సంప్రదించాలి : వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్యారాణి

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి)
మండల పరిధిలోని రైతులకు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ ఏడు రకాల విత్తనాల కోసం ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్యారాణి సోమవారం రాజపురం గ్రామంలో ప్రారంభించారు. రాజపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నర్సాపురం, నామవరం రెవెన్యూ గ్రామాలకు చెందిన సుమారు 65 మంది రైతులకు బోనస్ విత్తనాల కోసం ఆన్‌లైన్ నమోదు చేశారు. ఈ సందర్భంగా రైతులకు అవసరమైన వివరాలను నమోదు చేసి ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న బోనస్ ఏడు రకాల విత్తనాలను పొందేందుకు అర్హులైన రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంకా నమోదు చేసుకోని రైతులు తమ సమీపంలోని రైతు వేదికలకు వచ్చి ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం, నామవరం రెవెన్యూ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాల పంపిణీ

కొత్తగూడెం క్రైమ్ ,ఆగస్టు 31(జనం సాక్షి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని బసవతారక కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల, ప్రీ-ప్రైమరీ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బసవతారక కాలనీ సర్పంచ్ జరుపుల కాశమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భానోత్ హర్సింగ్, ఉపాధ్యాయురాలు అలివేలు మంగమ్మ, ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, ఆయాలు పాల్గొని విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలను అందజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడింది.

## ప్రత్యేక పిల్లల ఆటల పోటీలు

కామేపల్లి,ఆగస్టు 31 (జనంసాక్షి):
మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో కొత్త లింగాల ప్రాథమికోన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు మండల స్థాయి ఆటల పోటీలను ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి జి. వెంకట్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ ఇట్టా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు ప్రత్యేక అవసరాల పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గోవిందరాల ఉన్నత పాఠశాల దేహదారుఢ్య ఉపాధ్యాయులు షేక్ ముజాహిద్ పర్యవేక్షణలో పోటీలు సాగాయి. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక విద్యాకర్తలు బోధకులు ఎం.అనిత కుమారి, టి.శైలజ,జి. శివకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.మాలిక, భౌతిక చికిత్సకులు జి. రూతమ్మ, సంరక్షకురాలు జి.లలిత, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది లు డి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.






## ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణపై గ్రామసభ



కనగల్లు, ఆగస్టు 31 (జనంసాక్షి)
ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా లచ్చగూడెం గ్రామపంచాయతీలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. పలు కారణాలతో గ్రామపంచాయతీలో 143 మంది ఓటర్లకు బిఎల్ఓ ల ద్వారా నోటీసులు అందుకున్నారు అట్టి ఓటర్లలో 102 మంది ఓటర్లు సమగ్ర వివరాలతో గ్రామపంచాయతీకి వచ్చి సరైన ధ్రువీకరణ పత్రాలు చూపి దరఖాస్తు చేసుకోగా వాటిని క్షుణ్ణంగా పరిశీలన చేసి సక్రమమైనవిగా గుర్తించి వెంటనే కంప్యూటర్లో నమోదు చేశా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఎన్ పార్వతమ్మ, ఆర్ ఐ మర్రి యాదగిరి, స్థానిక సర్పంచ్ కట్టే బయిన సైదయ్య, జిపిఓ లతీఫ్, జూనియర్ అసిస్టెంట్ కె వెంకటేష్, బి ఎల్ వో పద్మ, బి ఎల్ ఎ పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు





చింతపల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి)
చింతపల్లి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ సుజాత తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను ఆమె స్వీకరించి, సంబంధిత సమస్యలను పరిశీలించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మితో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.



## బదిలీపై వెళుతున్న ఎస్ ఐ కె వెంకటేష్‌కు ఘనంగా వీడ్కోలు సన్మానం

**పెనుబల్లి ఆగస్టు 31 (జనంసాక్షి)**

బదిలీపై వెళుతున్న వి ఎం బంజర్ ఎస్ ఐ కే వెంకటేష్ కు సోమవారం పెనుబల్లి మండల కేంద్రంలోని విఎం బంజర్ ఆర్కే లాడ్జిలో ఘన వీడ్కోలు సన్మానం జరిగింది. పెనుబల్లి మండలం వి ఎం బంజర్ పోలీస్ స్టేషన్ నుండి ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళుతున్న వెంకటేష్ ను లంక సాగర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల లు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లూరు శేఖర్ రావు, కొల్లి రాజబాబు, కొల్లి శ్రీనివాసరావు, కొల్లి ప్రసాద్, పూజలఉమామహేశ్వరరావు, మెరుగు వెంకన్న, విఎం బంజర్ ఉప సర్పంచ్ తాళ్లూరి రవి,చావా శేషయ్య తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గోవింద్రాలలో నేటి నుంచి మండల స్థాయి క్రీడా సంబరాలు

**కామేపల్లి,ఆగస్టు 31 (జనంసాక్షి):**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకుపాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా,క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కామేపల్లి మండల స్థాయి పోటీలు గోవింద్రాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి.ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి జి వెంకట్ ఒక ప్రకటన విడుదల చేశారు.పోటీలలో భాగంగా కబడ్డీ,ఖో-ఖో, వాలీబాల్,దూకుడు పోటీ,గుండు విసిరే పోటీ,వంద మీటర్ల పరుగు పందెం నిర్వహించనున్నారు

**పోటీల వివరాలు:**

తొలి రోజు (సెప్టెంబర్ 1) బాలికల విభాగం పోటీలు
రెండో రోజు (సెప్టెంబర్ 2) బాలుర విభాగం పోటీలు
14 ఏళ్ల లోపు విభాగం 01.01.2013 తర్వాత జన్మించిన వారు అర్హులు.
17 ఏళ్ల లోపు విభాగం 01.01.2010 తర్వాత జన్మించిన వారు అర్హులు.

ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నాగేశ్వరరావు, నిర్వహణ కార్యదర్శిగా ఎస్.కే. ముజాహిద్ వ్యవహరిస్తున్నారు. మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను జయప్రదం చేయాలని.మండల విద్యాశాఖ అధికారి జి వెంకట్ కోరారు.

# నిరుపేదల పక్షపాతి కామ్రేడ్ మల్లయ్య

### ఘనంగా గాదెగాని మల్లయ్య 21వ వర్ధంతి

**మోటకొండూరు, ఆగస్టు 31(జనంసాక్షి):**



బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదల కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు కామ్రేడ్ గాదెగాని మల్లయ్య అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నల్ల ప్రదీప్ రెడ్డి అధ్యక్షతన మల్లయ్య 21వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం తదితరులు మల్లయ్య స్తూపానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. ఉమ్మడి మోటకొండూరు గ్రామపంచాయతీ లో రెడ్డిగట్టి శేషయ్య నాయకత్వంలో మల్లయ్య, రేగు సిద్దయ్య, కొల్లూరు ఇస్తారితో కలిసి సర్వే నంబర్ 950లో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచారని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు.జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ.. మల్లయ్య ఉమ్మడి యాదగిరి గుట్ట మండల కౌన్సిలర్‌గా పనిచేస్తూ మోటకొండూరు గ్రామంలో నిరుపేదల పక్షాన నిలిచారని అన్నారు. భూమి లేని వారికి సాగుభూమి దక్కేలా భూపోరాటంలో ముందున్నారని తెలిపారు. ఆరెగూడెంలో పెత్తందారుల ఆక్రమణలో ఉన్న గుడి, బడి స్థలాలను కాపాడేందుకు ప్రజా పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు బోల శ్రీనివాసు, పశువుల నరసింహ, మారబోయిన నరేష్, గాదెగాని మల్లేష్, మారబోయిన హేమలేష్, జహంగీర్, రేగు యాదయ్య, కొండ భీమయ్య, బిస పాండు, పేరబోయిన రమేష్, జాంగిర్, గాదెగాని నరసింహులు, నల్ల యుద్ధవరెడ్డి, జివిలికపల్లి పాండు, గాదెగాని కరుణాకర్, బీరకాయల మధు, బీసా నరసయ్య, గాదెగాని కార్తీక్, రాజు, కొల్లూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోపూజ, వైభవంగా వాయు లింగ అభిషేకం ప్రత్యేక పూజలు

మేళ్లచెరువు జ్వరం సాక్షి



మేళ్లచెరువు గ్రామంలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి చేరుకోవడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ముందుగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. వైభవంగా వాయు లింగ అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ ఇష్టకామేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పంచామృత అభిషేకం, రాహు కేతువులకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి మహానివేదన, హారతి సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసిన అనంతరం ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని గణపవరం గ్రామానికి చెందిన మద్ది రెడ్డి రవీందర్ రెడ్డి ధర్మపత్ని సత్యవతి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొంగపాక విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ, కార్యనిర్వహణాధికారి నాగెళ్ల శంబిరెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పెండ్లి లచ్చయ్య, ధర్మకర్తలు నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి, రామారావు, దేవమనితో పాటు పలువురు భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ‘సిండికేట్’ గుట్టు విప్పుతారా..?

**ఎక్సైజ్ ఎస్సై వసంతలక్ష్మికి ఫిర్యాదు**

**క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలంటూ వినతి**

**ఆరోపణలపై శాఖ ఏం తేలుస్తుందో..?**

**కారేపల్లి: ఆగస్టు 31, జనంసాక్షి,**

సింగరేణి మండలంలో మద్యం వ్యాపారం చుట్టూ వినిపిస్తున్న ‘సిండికేట్’ ఆరోపణలు ఇప్పుడు అధికారిక ఫిర్యాదు రూపంలో ప్రజావాణికి చేరాయి. మద్యం దుకాణాల నిర్వహణ, గ్రామాలకు మద్యం సరఫరా, బెల్ట్ షాపుల వ్యవహారంతో పాటు కొందరు ప్రైవేటు వ్యక్తుల జోక్యంపై విచారణ జరపాలని కోరుతూ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు అందజేశారు. ఎక్సైజ్ ఎస్సై వసంతలక్ష్మి దరఖాస్తును స్వీకరించారు. మండలంలో మద్యం విక్రయాలు నిబంధనల మేరకే సాగుతున్నాయా..? దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బందికి సంబంధించిన వివరాలు సక్రమంగా ఉన్నాయా..? గ్రామాలకు మద్యం ఏ మార్గంలో చేరుతోంది..? అనే అంశాలను అధికారులు పరిశీలించాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిసింది.

ముఖ్యంగా ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉండాల్సిన తనిఖీలు, మద్యం నియంత్రణ వ్యవహారాల్లో ప్రైవేటు వ్యక్తులు జోక్యం చేసుకుంటున్నారంటూ వినిపిస్తున్న ఆరోపణలను కూడా అధికారులు తీవ్రంగా పరిగణించాలని కోరుతున్నారు. ఆరోపణల్లో నిజానిజాలు తేలాలంటే ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులు, స్టాక్, విక్రయాలు, సిబ్బంది వివరాలను పరిశీలించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ఫిర్యాదుతోనైనా కదలిక వస్తుందా..?**

ఇప్పటివరకు స్థానికంగా చర్చకు పరిమితమైన ‘సిండికేట్’ వ్యవహారం ప్రజావాణి వరకు చేరడంతో ఎక్సైజ్ శాఖ స్పందన కీలకంగా మారింది. దరఖాస్తు స్వీకరణతోనే సరిపెడతారా..? లేక ఆరోపణల మూలాల్లోకి వెళ్లి విచారణ చేపడతారా..? అక్రమాలు బయటపడితే బాధ్యులపై చర్యలు ఉంటాయా..? అన్నది వేచి చూడాల్సిందే. ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుపై పారదర్శక విచారణ జరిపి ‘సిండికేట్’ ఆరోపణలకు తెరదించాలని స్థానికులు కోరుతున్నారు. ఇది “సిండికేట్ గుట్టు విప్పుతారా..?” అనే కోణంలో వచ్చింది.




## నేరేడుచర్లలో డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన

**నేరేడుచర్ల ఆగస్టు 31 (జనంసాక్షి) :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే నేరేడుచర్ల మండలంలోకొనసాగుతున్నదని, మండల వ్యవసాయ అధికారి ఎస్ కే జావేద్ తెలిపారు. రెవెన్యూ గ్రామాల వారీగా వాలంటీర్ల ద్వారా ఈ సర్వేను నిర్వహిస్తునట్లు తెలిపారు. ఇందులో భాగంగా డిజిటల్ అధికారులు నేరేడుచర్ల గ్రామంలో జరుగుతున్న డిజిటల్ క్రాప్ సర్వేను అధికారులు పరిశీలించారు. రైతులు పండిస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో ఎలా నమోదు చేస్తున్నారో పరిశీలించి, వాలంటీర్లకు తగు సూచనలు, సలహాలు అందించారు. సర్వేను పకడ్బందీగా, తప్పులు లేకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు హిమబిందు, నిర్మల, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఇచ్చిన వందరోజుల హామీలు వెయ్యి రోజులైనా అతిగతి లేదు

○ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు నియోజకవర్గస్థాయి

○సమావేశంలోమాజీ ఎం ఎల్ ఏ సండ్ర



**పెనుబల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి)**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 100 రోజులలో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినా ఇచ్చిన హామీలకు అతీగతీ లేదని సత్తుపల్లి మాజీ ఎం ఎల్ ఏ సండ్ర వెంకట వీరయ్య అన్నారు.బి ఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం సోమవారం వి ఎం బంజర్ సప్తపది ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష నాయకులను దుర్భాషలాడి పబ్బం గడుపుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయాలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందరికీ సమానంగా అందజేసిన ఘనత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ కుటుంబం అయితేనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని, మిగిలిన పార్టీ వారు నిరుపేదలైన ఇల్లు ఇవ్వడం లేదన్నారు. మహిళలకు నెలకు 2500, వృద్ధాప్య పెన్షన్ 4000, దివ్యాంగుల పెన్షన్ 6000, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీ, ఫీజు రియంబర్స్మెంట్, రైతు భరోసా పెంపు, రైతు కూలీల, ఆటో కార్మికులకుకు 12,000, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాల కల్పన వంటి కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల గ్యారెంటీ ప్రకారం ఇవ్వాలని తాము రూపొందించిన కాంగ్రెస్ బాకీ కార్డు ఒకటో తారీకు నుంచి ఏడో తారీకు వరకు ప్రతి ఇంటికి చేరేవరకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ అరాచకాలను,ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తీరును , ప్రజలకు ఇచ్చిన హామీల ఎగవేతను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కోరారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడే ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి



**తుంగతుర్తి అక్టోబర్ 31 (జనంసాక్షి)**

ఉపాధ్యాయుల న్యాయ మైన సమస్యలపై నేడు హైదరాబాదులో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ అధ్యక్షులు పోతరాజు చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు, సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి ప్రభుత్వం దాటవేసే ధోరణిని అవలంబిస్తుందని అన్నారు, దీంతో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, కొత్త పి ఆర్ సి ని ప్రకటించి పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు, ఈ ధర్నాకు ఉపాధ్యాయులు ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## మల్లారం గ్రామపంచాయతీలో వి జి పి పి పనుల గుర్తింపుపై గ్రామసభ

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు31 (జనం సాక్షి):**

పాల్వంచ మండల పరిధిలోని మల్లారం గ్రామపంచాయతీ నందు వి జి ప పనుల గుర్తింపు కోసం సర్పంచ్ అధ్యక్షతన సోమవారం మొదటి గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభలో గ్రామ అభివృద్ధికి చేపట్టాల్సిన విజిపిపి పనుల గురించి ప్రజలకు అధికారులు వివరించడం జరిగింది. గ్రామ ప్రజల అవసరాలు, ప్రాధాన్యతలను పరిగణనలోకి తీసుకొని పనులను గుర్తించేందుకు చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి , ఏపీడి , రమణ , డిటిసి రాజు , గ్రామపంచాయతీ సర్పంచ్ , పంచాయతీ కార్యదర్శి , టీఏ, ఎఫ్ఏ, ఈసీ, మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా విముక్తి జాతుల దినోత్సవము



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 31( జనంసాక్షి )**

వివక్షకు గురైన విముక్తి జాతుల అభివృద్ధికి ప్రభుత్వం, సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఐ. గ్రేసమ్మ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సముదాయంలోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో విముక్తి జాతుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ చారిత్రకంగా వివక్షకు గురైన విముక్తి జాతుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు సమాజం కూడా తన వంతు బాధ్యతగా సహకరించాలని అన్నారు.విముక్తి జాతుల విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, సామాజిక భద్రత వంటి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.విముక్తి జాతుల హక్కులను పరిరక్షిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా యువతకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడం ద్వారా వారు స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.యువతలో విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన పెంచి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలు సమన్వయంతో పనిచేసినప్పుడే విముక్తి జాతులు, సంచార, అర్ధ సంచార వర్గాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వల్లపు సోమరాజు, డాక్టర్ కె.వి. కృష్ణారావు, దేరంగుల బ్రహ్మం, పొదిలి నరసింహ రావు, షేక్ మస్తాన్, పఠాన్ బడే ఖాన్, బత్తుల గోపాల్, ఒర్సు కృష్ణా, మల్లూరు కృష్ణయ్య, బాలేఘాట్ నరసింహ రావు, సిహెచ్ వెంకన్న, షేక్ ఉస్మాన్, ఎస్కే మస్తాన్, బి .నాగేశ్వరరావు, జి రాము, వి.ఉపేందర్, ఎస్కే షకీలా, చెల్లా మల్లాద్రి, బత్తుల నాగరాజు, కే సురేష్, వేముల వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ కార్పొరేట్ మతోన్మాద విధానాలకు

# వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలి

○ ఢిల్లీ జంతర్ మంతర్ జెన్ జీ పోరాటం స్ఫూర్తిదాయకం, చారిత్రాత్మకం

○ ప్రజాస్వామ్య పరిరక్షణకు దారి చూపిన పోరాటం - ఐషీ ఘోష్, నాగరాజు




**ఖమ్మం రూరల్, ఆగస్టు 31(జనంసాక్షి):**

మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా సహాయ కార్యదర్శి ఐ షి ఘోష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు.ఢిల్లీలో పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువత చేపట్టిన పోరాటం స్ఫూర్తిదాయకమైనదని పేర్కొన్నారు.ఖమ్మం రూరల్ మండల కేంద్రంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన 'జెన్ జీ మీట్' లో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి ఐ షి ఘోష్ మాట్లాడుతూ, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థి, యువత ఉద్యమం దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఒక కొత్త దిశను చూపించిందన్నారు. విద్యార్థులు తమ విద్యా, ఉద్యోగ హక్కుల కోసం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం కూడా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే పేపర్ లీకేజీలు, పరీక్షల నిర్వహణలో అవకతవకలు, నిరుద్యోగం వంటి సమస్యలపై ప్రభుత్వాలు బాధ్యత వహించాల్సిందేనని అన్నారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ, దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం వ్యక్తిగత సమస్యలు కావని, అవి ప్రభుత్వ విధానాలతో ముడిపడి ఉన్నాయని అన్నారు. విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ వైపు నడిపించే విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఢిల్లీ జంతర్ మంతర్ పోరాటం యువతలో ప్రశ్నించే తత్వానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిందన్నారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రజనీకాంత్ మాట్లాడుతూ, ఢిల్లీ జంతర్ మంతర్ పోరాటం స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, అధ్యాపకుల ఖాళీలు, ఫీజుల భారంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మమత ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాలను నిర్వహించి, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఐక్యం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజు ఉపాధ్యక్షులు వెంకటేష్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాత్విక, జిల్లా కమిటీ సభ్యురాలు పూజిత, సుశాంత్ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్ డివిజన్ నాయకులు శ్యామ్,లోకేష్ యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేత్రదానం చేయండి - మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపండి

## ○ అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 31 (జనంసాక్షి)**
నేత్రదానం చేయడం ద్వారా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నేత్రదాన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు డాక్టర్ పి. శ్రీజతో పాటు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేత్రదాన ప్రాధాన్యత, అర్హతలు, నేత్రదానం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఖమ్మం నేత్రనిధి అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 41వ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న నేత్రదాన అవగాహన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు “నేత్రదానం చేయండి ? మరోకరి జీవితంలో వెలుగులు నింపండి”× అనే సందేశంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నేత్రదానం ఎవరైనా చేయవచ్చని తెలిపారు. కళ్లద్దాలు వాడేవారు, మధుమేహం, బీపీ, ఆస్తమా వంటి వ్యాధులతో బాధపడేవారు, కంటిశుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారు కూడా నేత్రదానం చేయవచ్చని పేర్కొన్నారు. కామెర్లు, ఎయిడ్స్, బ్లడ్ క్యాన్సర్ కారణంగా మరణించిన వారు నేత్రదానానికి అనర్హులని, ఇతర కారణాలతో మరణించిన వారు ఏ వయస్సులోనైనా నేత్రదానం చేయవచ్చని తెలిపారు.ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నేత్రదానం వల్ల మృతదేహం ముఖాకృతిలో ఎలాంటి మార్పు ఉండదని, కంటి పై పొర అయిన కార్నియాను మాత్రమే సేకరిస్తారని చెప్పారు. నేత్రదానం చేసిన వ్యక్తి మరణించిన అనంతరం కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, నేత్రదానం ఒక మహత్తర సేవగా గుర్తించాలని కోరారు.మరణించిన వ్యక్తి నుంచి 6 నుంచి 8 గంటల్లోపు నేత్రాలను సేకరించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. మరణించిన వెంటనే కళ్లను మూసి వాటిపై తడి గుడ్డ లేదా ఐస్ ముక్క ఉంచాలని, తల క్రింద రెండు దిండ్లు ఎత్తుగా ఉంచాలని, ఫ్యాన్‌ను ఆఫ్ చేయాలని సూచించారు. మరణం సంభవించిన వెంటనే ఖమ్మం నేత్రనిధికి సమాచారం అందించడం ద్వారా సకాలంలో నేత్రదానం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. తమ చుట్టుపక్కల ఎవరైనా మరణించినప్పుడు వారి కుటుంబ సభ్యులను నేత్రదానానికి ప్రోత్సహించి ఖమ్మం నేత్రనిధికి సమాచారం అందించాలని సూచించారు. “సర్వేంద్రియానాం నయనం ప్రధానం నేత్రదానం శ్రేష్ఠదానం” అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.నేత్రదానం చేసిన వారి భౌతికకాయాన్ని



ఖమ్మం పట్టణంలోని ఆసుపత్రుల నుంచి వారి స్వస్థలానికి తరలించేందుకు ఖమ్మం నేత్రనిధి ఆధ్వర్యంలో ఉచిత వ్యాన్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. అంతిమయాత్ర సమయంలో వైకుంఠధామం వరకు కూడా ఉచిత వాహన సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నేత్రదానం చేయదలచిన వారు లేదా నేత్రదానానికి సంబంధించిన వివరాల కోసం ఖమ్మం ఐ బ్యాంక్ సెల్ నంబర్లు 9397191919, 9247571995 నందు సంప్రదించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నేత్రదానంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ నేత్రదాన ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిబిసిఎస్ డాక్టర్ బి. వెంకట నర్సయ్య, ఆప్తాలమిక్ సిబ్బంది ప్రవీణ్, నరేష్, కౌన్సిలర్ హరిప్రసాద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్‌నగర్ లో ముత్యాలమ్మ జాతర తేదీలు ఖరారు

**హుజూర్ నగర్, ఆగస్టు 31 (జనంసాక్షి):**
పట్టణంలోని రామాలయం సెంటర్లో ముత్యాలమ్మ జాతర కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ముత్యాలమ్మ జాతర సెప్టెంబర్ 06(ఆదివారం), 07(సోమవారం) తేదీల్లో జరపాలని సోమవారం ముత్యాలమ్మ జాతర కమిటీ నిర్ణయించింది. సెప్టెంబర్ 03 న (గురువారం) పట్టణంలో సల్లకుండ ఎత్తే కార్యక్రమం ద్వారా జాతర ప్రారంభమై..06న ఆదివారం పెద్ద ముత్యాలమ్మ తల్లికి.., 07న సోమవారం చిన్న ముత్యాలమ్మ తల్లికి..,10న గురువారం కనకదుర్గమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు జరగనున్నాయి. పట్టణ ప్రజలందరూ ముత్యాలమ్మ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని ముత్యాలమ్మ జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, కుల పెద్దలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ జాతర కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## రఘునాథపాలెంలో ఘనంగా దివ్యాంగ విద్యార్థుల మండల స్థాయి క్రీడా పోటీలు

**విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాల ప్రదానం**

**ఉత్సాహంగా పాల్గొన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలు**



**రఘునాథపాలెం, (జనంసాక్షి) :**
రఘునాథపాలెం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో సోమవారం ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ బాలబాలికలకు మండల స్థాయి ఆటల పోటీలను ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రన్నింగ్ (పరుగు పందెం), మ్యూజికల్ చైర్స్ (కుర్చీల ఆట), కప్పగంతులు (ఫ్రాగ్ జంప్), డ్రాయింగ్ మరియు క్యారమ్స్ వంటి పలు రకాల పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అధికారులు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి. రాములు, గ్రామ సర్పంచ్ జి. కృష్ణారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. రాధా రుక్మిణి, భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయుడు ఎస్. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో వ్యక్తి మృతదేహం వెలికితీత

**సాహసోపేతంగా మృతదేహాన్ని బయటకు తీసిన అన్నం ఫౌండేషన్**

**ఖమ్మం, (జనంసాక్షి) :**



ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలపేటకు చెందిన పెంటి కృష్ణయ్య (50) ఈ నెల 29న ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో బాలపేట సమీపంలోని వ్యవసాయ బావిలో కృష్ణయ్య మృతదేహం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అర్బన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని బావి నుంచి బయటకు తీసి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించేందుకు అన్నం ఫౌండేషన్ సహాయం కోరారు. పోలీసుల సమాచారం మేరకు వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ సిబ్బంది అంబులెన్స్‌తో ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం వాహనం వెళ్లలేని పరిస్థితిలో పొలాల మధ్య కాలినడకన వ్యవసాయ బావి వద్దకు చేరుకున్న ఫౌండేషన్ సిబ్బంది తాళ్ల సహాయంతో బావిలోకి దిగి సాహసోపేతంగా మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యుల సమక్షంలో మృతదేహాన్ని వెలికితీసి, అన్నం ఫౌండేషన్ అంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగారంలో పశువైద్య శిబిరం

**గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న పశువులకు చికిత్సలు**

**చంద్రుగొండ, ఆగస్టు 31 (జనంసాక్షి):**
తుంగారం గ్రామపంచాయతీలో సోమవారం పశుసంవర్ధక, పశుగణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుగులోత్ ప్రవీణ్ ప్రకాష్ నాయక్ శిబిరాన్ని ప్రారంభించారు.మండల పశు వైద్యాధికారి డాక్టర్ వేమూరి సంతోష్ గర్భకోశ వ్యాధి లక్షణాలు ఉన్న పశువులను గుర్తించి చికిత్సలు అందించారు. దూడలకు నత్తల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల్లో అనారోగ్య లక్షణాలను ముందుగానే గుర్తించి, వెంటనే పశువైద్యాధికారులకు లేదా గోపాలమిత్రులకు సమాచారం అందించాలని కోరారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ భుక్య నరేష్, సిబ్బంది హబీబ్, సలీం, గోపాలమిత్రులు ప్రసాద్, రాము, నరేష్, దాసు, సురేష్, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఓట్లను తొలగించడానికే సర్ నోటీసుల ప్రక్రియ

- ○సిపిఎం జిల్లా నాయకులు విటల్, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి కాటినేని
- ○ ఇది ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య
- ○ ఎలక్షన్ కమిషన్ ను పావుగా వాడుకుంటున్న కేంద్ర ప్రభుత్వం
- ○ నోటీసులను ఉపసంహరించుకోవాలి

**పెనుబల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి)**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో ఎలక్షన్ కమిషన్ ప్రజలతో ఆటలాడుకుంటోందని, నోటీసులు ఉపసంహరించుకొని ఓట్లను తొలగించే ప్రక్రియను ఆపివేయాలని సీపీఎం జిల్లా నాయకులు చలమాల విఠల్ రావు,పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి కాటినేని శ్రీనివాసరావు,తెలుగుదేశం నాయకులు పంతంగి వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు.2002 ఓటర్ల జాబితాలోని పేర్లలోని అక్షరాలకు ప్రస్తుత ఓటర్ల జాబితాలోని అక్షరాల్లో ఉండే చిన్న చిన్న తేడాలకు నోటీసులు ఇచ్చి జనాల్ని ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. తగిన సిబ్బందిని నియమించకుండానే నోటీసులిచ్చి హాజరు కావాలనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇచ్చిన నోటీసులకు తగిన పత్రాలు సమర్పించడానికి ప్రజలు ఒకటి రెండు రోజులు సమయం కేటాయించాల్సి వస్తుందన్నారు. ఉదయం వచ్చిన వాళ్లు సాయంత్రం వరకు వేచి ఉండాల్సి వస్తుందని, అప్పటికి సమయం సరిపోకపోతే మరుసటి రోజు రమ్మని బీ ఎల్ ఓ లు పేర్కొనడం వింతగా ఉందన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలు నింపేటప్పుడే ఈ దోషాలను సవరణ చేయాల్సిన అధికారులు తిరిగి ఇప్పుడు ప్రజలకు నోటీసులు ఇచ్చి కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటున్నారని అన్నారు. అక్షరాల్లో ఉండే చిన్న చిన్న తేడాలకు మీ పేరు, మీ తండ్రి పేరులో తేడాలు, వ్యత్యాసాలు, పొరపాట్లు ఉన్నాయంటూ నోటీసులు ఇవ్వడంతో ప్రజలు గందరగోళ పడుతున్నారు. ఇచ్చిన నోటీసులకు తగిన ధృవీకరణ పత్రాలతో పంచాయతీ కార్యాలయాలకు హాజరుకావాలని ఒకటి రెండు రోజుల వ్యవధితో నోటీసులు ఇస్తున్నారు. ఎన్యుమరేషన్ పత్రాలు నింపి అందజేయడానికి ప్రజలు ఆనాడు ఎంతో సమయం కేటాయించారని, తిరిగి ఇప్పుడు నోటీసులకు జవాబిస్తూ హాజరుకావాలనడంతో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని నాయకులు ఆరోపించారు. ఇంత చేసినవతుది జాబితాలో పేర్లు ఉంటాయో లేవో బీ ఎల్ వో లు చెప్పలేకపోతున్నారు. సమర్పించిన ధృవీకరణ పత్రాల ప్రామాణికతను నిర్ధారించడానికి వెరిఫికేషన్ కు పంపబడతాయని నోటీసుల్లో పేర్కొనడం కూడా మరింత గందర గందరగోళానికి దారితీస్తుందన్నారు. ఇదంతా చూస్తుంటే ప్రజల ఓట్లు ఉద్దేశపూర్వకంగా తొలగించడానికే కేంద్ర ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ ను పావుగా





వాడుకుంటుందని ఆరోపించారు. ఇది ప్రజల ప్రజాస్వామిక హక్కులను హరించడమేనని పేర్కొన్నారు. ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకొని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు చోట్ల ఉన్న ఓట్లను ( ద్వంద్వ ఓట్లు ), మరణించిన వారి ఓట్లను తొలగించడానికి ఎవరికీ అభ్యంతరం ఉండదన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘోర నిర్లక్ష్యం

# వాటర్ ట్యాంక్‌లో బల్లి

- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం
- సర్కారు బడిలో నిర్లక్ష్యపు నీరు
- బడి ఎదుట కార్పొరేటర్, ఏఐవైఎఫ్ ధర్నా..

**చుంచుపల్లి మండలం 31 ఆగస్టు జనంసాక్షి :** చుంచుపల్లి మండలం, బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం తీవ్ర కలకలం రేపింది. పాఠశాలలోని వాటర్ ట్యాంకులో బల్లి పడి చనిపోయినప్పటికీ, ఆ విషయాన్ని గుర్తించకుండా అదే నీటిని ఉపయోగించి విద్యార్థుల కోసం వంట తయారు చేసారు.. ఈ ఘటనపై ఏఐవైఎఫ్ నాయకులు, విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ట్యాంకులో చనిపోయిన బల్లి ఉన్న నీటిని వంటకు ఉపయోగించడం పాఠశాల యాజమాన్యం, సంబంధిత సిబ్బంది పర్యవేక్షణ లోపానికి నిదర్శనమని ఏఐవైఎఫ్ నాయకులు మండిపడ్డారు. విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు ఈ విషయం వెలుగులోకి రావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని వారు పేర్కొన్నారు.ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన 27వ డివిజన్ కార్పొరేటర్ హరిత



పాఠశాల ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో అధికారులు, పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని ఆమె తప్పుబట్టారు.విద్యార్థులకు



అందించే మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలోని తాగునీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు, వంటగది మరియు ఆహార పదార్థాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కోరారు.



## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్

**కల్లూరు ఆగస్టు 31 (జనంసాక్షి)**

కల్లూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో ప్రైవేటు రక్త పరీక్షా కేంద్రాలు నిర్వహించే యజమానులు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ బాబు హెచ్చరించారు.సోమవారం కల్లూరు మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని పలు రక్తపరీక్ష కేంద్రాలను డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్ లోని పరికరాలను, రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ విధిగా ధరల పట్టికను ప్రదర్శించాలని అన్ని ప్రభుత్వ అనుమతులను కలిగి ఉండాలని తెలిపారు. జ్వర పీడితుల వివరాలను ప్రభుత్వ ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని అర్హులైన సిబ్బంది మాత్రమే రక్త పరీక్షలు చేయాలని రక్త పరీక్ష కేంద్రాల యజమానులకు సూచించారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలు అతిక్రమించిన ఎడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో పాటు కల్లూరు వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## సునంద రైస్ మిల్లుకు అనుమతి ఇస్తే ఉద్యమమే : ఎమ్మార్పీఎస్

**గరిడేపల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి):**

ప్రభుత్వానికి 22 కోట్లు నష్టం కలిగించిన సునంద రైస్ మిల్లుకు రీఓపెనింగ్ అనుమతి ఇవ్వకూడదని ఇస్తే ప్రజా ఉద్యమం తప్పదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో గ్రామ ప్రజలు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. సీఎంఆర్ బియ్యం అక్రమాలతో అరెస్ట్ అయిన మిల్లును బ్లాక్ లిస్టులో పెట్టి అక్కడినుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, మాచర్ల కనకయ్య, పిట్ట అశోక్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దూర వినోద్, పిట్ట నాగార్జున, ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగరాజు, కుర్రి వెంకన్న, పిట్ట నరసయ్య,అమరారపు మహేష్, అమరారపు రవి మొదలైన వారు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్

**కల్లూరు ఆగస్టు 31(జనంసాక్షి)**



కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురం గ్రామానికి చెందిన కంచెపోగు వెంకటరత్నం? సుగుణమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్ వివాహం ఇటీవల వివాహం జరిగింది. ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ నూతన వధూవరులు శ్రీకాంత్?విజయ లను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.అనంతరం కల్లూరు మండలం పాయపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. నూతన గృహ యజమానులను అభినందించి, వారు సుఖసంతోషాలతో పాడిపంటతో అష్టైశ్వర్యములతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో కల్లూరు మాజీ ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రు అర్జున్ రావు, భాగం ప్రభాకర్ చౌదరి, ఎస్కే ఉస్మాన్, ఆలకుంట నరసింహారావు, వేము దినాకర్, కమలాకర్ రావు, ఎం గోపి కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించాలి

### రైతులకు మందులు, ఎరువులు సొసైటీల ద్వారానే అందించాలి

**చంద్రుగొండ, ఆగస్టు 31 (జనంసాక్షి):**



మండలంలోని స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో అశోక్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కన్వీనర్ వేణు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల సమస్యలపై మాట్లాడుతూ రైతులకు అవసరమైన మందులు, ఎరువులను సరిపడా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. యాప్ ద్వారా కాకుండా రైతులకు సొసైటీల ద్వారా మందులు, ఎరువులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనివల్ల రైతులకు సులభంగా, పారదర్శకంగా వ్యవసాయ అవసరాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు, రైతులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వెంకటాచారి, గాలి రామారావు, చల్లపల్లి రాజా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 31 (జనంసాక్షి)**

ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లాలో ఉన్న విద్య, వైద్య, ఇతర అంశాలను సూచిస్తూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, జిల్లా పరిధిలో సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు.కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ పంచాయతీకి చెందిన సంతోష్ లకావత్ గ్రామంలో ప్రత్యేక అధికారి పాలన కాలంలో సుమారు 9 లక్షల రూపాయల వరకు జరిగిన బిల్లుల చెల్లింపులపై సమగ్ర విచారణ, ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిప్యూటీ సీఈఓ ఖమ్మంకు రాస్తూ సెప్టెంబర్ 9 నాటికి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాల్సిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు.



కల్లూరు మండలం తాళ్లూరి వెంకటాపురం గ్రామానికి చెందిన పాశం నాగేశ్వరరావు తన కుమార్తె పాశం ప్రియమణిని లంకపల్లి బిసి గురుకులం నుంచి రెబ్బవరం బీసీ గురుకులం పాఠశాలకు మార్చాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సిఓ బిసి సంక్షేమ అధికారికి రాస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు.తిరుమలాయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామానికి చెందిన జోగుపర్తి బుచ్చమ్మ తన భర్త మరణించిన తర్వాత తనకు తెలియకుండా భర్త పేరు మీద ఉన్న ఆరు ఎకరాల 30 గుంటల భూమి తన కుమారుడు, కోడలు వారి పేరు మీద పాస్ పుస్తకం చేయించుకున్నారని, ఇప్పుడు తన సంరక్షణకు కూడా ఎటువంటి సహాయం చేయడం లేదని తన పోషణ పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.


## కల్మల్ చెరువు పశువైద్యశాలకు డాక్టర్ ను నియమించాలి : అంజి నాయక్

గరిడేపల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి):



గరిడేపల్లి మండలంలోని కల్మల్ చెరువు గ్రామంలోని పశువైద్యశాలలో పర్మినెంట్ డాక్టర్ సిబ్బంది అందుబాటులో లేక పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షులు గుగులోతు అంజి నాయక్ ఆరోపించారు.గత నెల రోజులుగా ఇంఛార్జి డాక్టర్ పరిధిలోనే పశువైద్యశాల నడుస్తోందని దీంతో కల్మల్ చెరువు పరిధిలోని శీత్ల తండా, సోమ్లా తండా, లుంబా తండాల్లోని గిరిజన పాడి రైతులు సమయానికి వైద్య సేవలు అందక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.కావున సంబంధిత అధికారులు స్పందించి పశువైద్యశాలలో పూర్తిస్థాయిలో డాక్టర్, సిబ్బందిని నియమించి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# చాంబర్ 'చైర్' కోసం చిచ్చు!




- రిజిస్టర్డ్ కమిటీ ఉండగానే 'అడ్వైజర్ కమిటీ' ఎంట్రీపై దుమారం..
- ఆగస్టు 2న సభ్యత్వానికే పరిమితమైన సర్వసభ్య సమావేశం.. ఇప్పుడు ఎన్నికలకు అధికారం ఎవరిచ్చారు?
- కమిటీ అధికారం తేలకుండానే ఎన్నికల హడావుడా?
- 'కులాల కంపు'పై సభ్యుల అసంతృప్తి

**భద్రాచలం ఆగస్టు 31 (జనంసాక్షి):**
భద్రాచలం పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో 'చైర్' కోసం చిచ్చు రేగిందా? అన్న చర్చ వ్యాపార వర్గాల్లో హాట్‌టాపిక్ గా మారింది. నూతన కార్యవర్గ ఎన్నికల ప్రకటన నేపథ్యంలో ఇప్పటికే రిజిస్టర్డ్ కమిటీ కొనసాగుతుండగా.. కొత్తగా 'అడ్వైజర్ కమిటీ' పేరుతో కొందరు ప్రతినిధులు ఎన్నికల ప్రక్రియ, సభ్యత్వ నమోదుపై ప్రకటనలు చేయడం పలు ప్రశ్నలకు తావిస్తోంది.

**- ఆగస్టు 2న సమావేశం.. సభ్యత్వానికే పరిమితమా?**

చాంబర్ సభ్యుల ప్రకారం ఆగస్టు 2న సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అయితే ఆ సమావేశాన్ని ప్రధానంగా సభ్యత్వ నమోదు అంశానికే పరిమితం చేశారని వారు చెబుతున్నారు. ఎన్నికల నిర్వహణ, కొత్త కమిటీ ఏర్పాటు వంటి కీలక అంశాలపై స్పష్టమైన నిర్ణయం తీసు కున్నారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సభ్యత్వ నమోదు వరకే సమావేశం పరిమితమై ఉంటే.. ఆ తర్వాత ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు అధికారాన్ని ఎవరు ఇచ్చారు? సర్వసభ్య సమావేశంలో ఎన్నికలపై తీర్మానం జరిగిందా? జరిగితే దాని వివరాలు సభ్యులకు తెలియజేశారా? అనే ప్రశ్నలు వ్యాపారుల్లో వినిపిస్తున్నాయి.

రిజిస్టర్డ్ కమిటీ 'కాదు' అంటే.. ఎన్నికలకు అధికారం ఎవరిది? చాంబర్ ఆఫ్ కామర్స్‌కు రిజిస్టర్డ్ కమిటీ కొనసాగుతుండగా, దాని అధికారాలను పక్కనపెట్టి మరో కమిటీ పేరుతో ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం ఎంతవరకు సబబు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అసలు అడ్వైజర్ కమిటీని ఎవరు ఏర్పాటు చేశారు? దానికి ప్రాతిపదిక ఏమిటి? రిజిస్టర్డ్ కమిటీ అనుమతి తీసుకున్నారా? సభ్యుల సమక్షంలో తీర్మానం చేశారా? ఎన్నికల నిర్వహణకు ఆ కమిటీకి ఎవరు అధికారం ఇచ్చారు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు.

**- ఆగస్టు 31లోపు సభ్యత్వం.. సెప్టెంబర్‌లో ఎన్నికలు!**

ఆగస్టు 31లోపు సభ్యత్వ నమోదు పూర్తి చేసి సెప్టెంబర్‌లో నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిన నేపథ్యంలో.. ఎన్నికల ప్రక్రియను అధికారికంగా నిర్వహించేది ఎవరు? సభ్యత్వ నమోదుకు అధికారం ఎవరికి ఉంది? ఎన్నికల షెడ్యూల్ ఎవరు నిర్ణయించారు? అన్న అంశాలపై ముందుగా స్పష్టత అవసరమని వ్యాపారులు అంటున్నారు.

**- "ఎన్నికలు వద్దని ఎవరూ అనడం లేదు.**

కానీ ఎన్నికలు నిబంధనల ప్రకారం, సభ్యులందరికీ సమాచారం ఇచ్చి, పారదర్శకంగా జరగాలి. ముందుగా ఎవరి అధికారం ఏమిటో తేలాలి" అని పలువురు వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు.

**ప్రధాన ప్రతినిధి అనారోగ్యంతో ఉండగా.. ఎన్నికల హడావుడి ఎందుకు?**

చాంబర్ ప్రధాన ప్రతినిధి అనారోగ్యంతో ఉన్న సమయంలోనే ఎన్నికల ప్రక్రియకు సంబంధించి వేగంగా ప్రకటనలు వెలువడటంపైనా వ్యాపార వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుత కమిటీ పరిస్థితి, అధ్యక్షుడి అధికారాలు, తదుపరి ఎన్నికల నిర్వహణపై సభ్యులకు పూర్తి సమాచారం ఇవ్వకుండా ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు.

**- వ్యాపార వేదికలో 'కులాల కంపు' ఎందుకు?**

ఇదిలా ఉండగా చాంబర్ వ్యవహారాల్లో కుల, వర్గ ప్రాతిపదికన విభజన ఏర్పడుతోందనే చర్చ కొందరు సభ్యుల్లో అసంతృప్తికి కారణమవుతోంది. వ్యాపారులందరి ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన వేదికలో కులాలు, వర్గాల ప్రస్తావన రావడం సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చాంబర్ ఆఫ్ కామర్స్ అనేది ఒక వ్యక్తి, ఒక వర్గం లేదా ఒక కులానికి చెందిన సంస్థ కాదని.. పట్టణంలోని వ్యాపారులందరి సమస్యలకు వేదికగా నిలవాల్సిన బాధ్యత ఉందని పలువురు పేర్కొంటున్నారు.

**- జీఎస్టీ తర్వాత బలహీనమైన వేదిక.. ఇప్పుడు అంతర్గత రగడ ఎందుకు?**

జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత వ్యాపారుల సమస్యలపై చాంబర్ గతంలో ఉన్నంత బలమైన ప్రాతినిధ్యం కనిపించడం లేదనే చర్చ కూడా వ్యాపార వర్గాల్లో ఉంది. సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో కమిటీల వివాదం, ఎన్నికల రగడ, వర్గ విభేదాలు తెరపైకి రావడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- ముందు అధికారం తేల్చండి.. ఆ తర్వాతే ఎన్నికలు!**

ప్రస్తుత రిజిస్టర్డ్ కమిటీ ఎవరు? దాని అధికారాలు ఏమిటి? 'అడ్వైజర్ కమిటీ'కి ప్రాతిపదిక ఏమిటి? ఆగస్టు 2న జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నికలపై ఏమైనా నిర్ణయం తీసుకున్నారా? సభ్యత్వ నమోదు, ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకునే అధికారం ఎవరికి ఉంది? వంటి ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు. సభ్యులందరికీ సమాచారం ఇచ్చి, పూర్తి స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించి, బైలాలు? నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియను చేపడితేనే భవిష్యత్ వివాదాలకు చెక్ పడుతుందని వారు అంటున్నారు.

**- చాంబర్ ఎవరిది? కమిటీ ఎవరిది? 'చైర్'పై నిర్ణయం ఎవరిది?**

ప్రస్తుతం భద్రాచలం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో వినిపిస్తున్న ప్రధాన ప్రశ్నలు ఇవే. ఆగస్టు 2న సర్వసభ్య సమావేశం సభ్యత్వ నమోదు వరకే పరిమితమై ఉంటే.. ఇప్పుడు ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లే అధికారం ఎవరిది? రిజిస్టర్డ్ కమిటీని పక్కనబెట్టి కొత్త కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం ఎంతవరకు సమంజసం? అన్నది తేలాల్సి ఉంది. ఎన్నికల కంటే ముందు అధికారంపై స్పష్టత.. సభ్యులందరి సమ్మతితో నిర్ణయం.. ఆ తర్వాతే ఎన్నికల ప్రక్రియ చేపట్టాలని పలువురు వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఎన్నికల ప్రారంభ దశలోనే మరో వివాదానికి బీజం పడే ప్రమాదం ఉందని వ్యాపార వర్గాల్లో చర్చ సాగుతోంది.

## ప్రజావాణి 4 అర్జీల స్వీకరణ వంశీధర్

**మాడుగులపల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి):**




మాడుగులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది మండల నోడల్ అధికారి, ఎంపీడీవో జి. వంశీధర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగింది ప్రజావాణికి మండల పరిధిలోని సమస్త విభాగాధిపతులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వంశీధర్ మాట్లాడుతూ మండల ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకే ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్‌కు మొత్తం 4 అర్జీలు రాగా, అవన్నీ రెవెన్యూ శాఖకు చెందినవేనని వెల్లడించారు. ప్రజల నుంచి స్వీకరించిన ఆ 04 ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించాల్సిందిగా సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫార్వర్డ్ చేసినట్లు చెప్పారు. ప్రజల దరఖాస్తులపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సరోజ పావని వివిధ శాఖల మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌడ మహిళా సంక్షేమానికి కొత్త నాయకత్వం

### యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా అంతటి భాగ్యలక్ష్మి గౌడ్ నియామకం

**భువనగిరి, ఆగస్టు 31 (జనంసాక్షి)**



తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా అంతటి భాగ్యలక్ష్మి గౌడ్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో సోమవారం సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గట్టు రామచంద్రరావు చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ గౌడ మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో గౌడ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా గౌడ యువతులు, మహిళలకు విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడం, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మహిళలను మరింత బలోపేతం చేయడం తన ప్రధాన లక్ష్యాలని ఆమె వెల్లడించారు. మహిళలు తమ హక్కులు, అవకాశాలపై అవగాహన పెంచుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు సంఘం తరపున అవసరమైన కార్యక్రమాలను చేపడతానని తెలిపారు. తనకు జిల్లా మహిళా అధ్యక్షురాలి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గట్టు రామచంద్రరావుకు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నర్సింగ్ యమున గౌడ్‌కు, యువజన అధ్యక్షుడు మల్కాపురి శ్రీకాంత్ గౌడ్‌కు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్ గౌడ్‌కు, రాష్ట్ర, జిల్లా గౌడ సంఘం పెద్దలకు భాగ్యలక్ష్మి గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల గడపకు సొంతింటి వెలుగు

◆ భువనగిరిలో 120 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల అందజేత.. రూ.1,500 కోట్లతో అభివృద్ధి పనులు

◆ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



**భువనగిరి, ఆగస్టు 31, (జనంసాక్షి)**
పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన 444 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో సిద్ధమైన 120 ఇళ్లను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నూతన గృహాల్లో లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలను ఏళ్ల తరబడి నిరీక్షణకు గురిచేశారని విమర్శించారు. ఇళ్ల నిర్మాణం చేపట్టినా వాటిని పూర్తి చేసి అర్హులకు అందించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేయకుండా ప్రచారానికే పరిమితం చేసిందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసంపూర్తిగా ఉన్న గృహాలను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో 3,500 ఇళ్లను మంజూరు చేసి, 1,600 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, కొత్తగా మరో 2,000 ఇళ్లను కేటాయిస్తున్నామని వెల్లడించారు.

**అభివృద్ధే ధ్యేయం**
ప్రజల సమస్యలు తమకు తెలుసని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. సాగునీరు, తాగునీటి కాలువల పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని చెప్పారు. భువనగిరి నియోజకవర్గంలో రూ.1,500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ తమకు సమానమేనని, అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కాగితాలకే పరిమితమైందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రారంభించిన ప్రతి పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. ఆఖరి మెట్టు ఎక్కితేనే విజయం. ప్రారంభించిన ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేయడమే మా లక్ష్యం. పేదల సంక్షేమం, భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడేది లేదు అని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

**పాల్గొన్న ప్రజాప్రతినిధులు**
కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి–రవికుమార్, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, హౌసింగ్ పీడీ చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మర్రిగూడలో సెప్టెంబర్ 2, 3న పాఠశాల క్రీడా సమాఖ్య పోటీలు



**మర్రిగూడ, ఆగస్టు 31 (జనంసాక్షి)**
మర్రిగూడ మండలంలోని పాఠశాల విద్యార్థులకు సంబంధించిన పాఠశాల క్రీడా సమాఖ్య పోటీలు సెప్టెంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శారద తెలిపారు. సెప్టెంబర్ 2న సీనియర్ బాలబాలికలకు, సెప్టెంబర్ 3న జూనియర్ బాలబాలికలకు క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మర్రిగూడ పాఠశాల ప్రాంగణంలో జరగనున్నాయి. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం, వారిని ఉన్నతస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయడం పాఠశాల క్రీడా సమాఖ్య పోటీల ప్రధాన ఉద్దేశ్యమని మండల విద్యాశాఖ అధికారి శారద తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తమ పాఠశాలల విద్యార్థులను నిర్దేశిత సమయానికి పోటీ వేదికకు తీసుకువచ్చి, క్రీడా పోటీలు విజయ వంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఆమె కోరారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 31 (జనంసాక్షి):**
మండలంలోని అమరవరం గ్రామానికి చెందిన చేపూరి రామారావు తండ్రి గోపయ్య తన ఇంటి నందు కిరాణా షాప్ నడుపుకొని జీవనం సాగిస్తున్నాడు. తన కంటి ఆపరేషన్ నిమిత్తం ఈనెల 22వ తారీకున హైదరాబాద్ కు వెళ్లి అక్కడ వైద్యం చేయించుకుని 30వ తారీకున ఇంటికి వచ్చి చూడగా ఎవరో గుర్తుతెలియని దొంగలు ఇంటికి వెనకాల ఉన్న తలుపుని తెరిచి గడ్డపారతో ఇనుప బీరువాను పగలగొట్టి అందులో ఉన్నటువంటి రూ15 వేల రూపాయల నగదును దొంగిలించుకుని పోయారని ఆయన హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్ఐ చలికంటి నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

◆రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్

◆కలెక్టర్‌కు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ,డీఎస్పీ వినతి

**భువనగిరి, ఆగస్టు 31, (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి పేద విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చూడాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) నాయకుడు రాసాల వినోద్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాసాల వినోద్‌యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన దాదాపు రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బకాయిలు విడుదల కాకపోవడంతో ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులు కళాశాలల్లో తమ చదువులను కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో విద్యార్థులు విద్యాసంస్థల ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, బకాయిలు పేరుకుపోవడంతో కొందరి చదువులు మధ్యలోనే నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడటం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.
పేద విద్యార్థుల చదువు ఆగిపోతే దాని ప్రభావం ఒక్క విద్యార్థిపైనే కాదు మొత్తం కుటుంబంపై పడుతుంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి అని రాసాల వినోద్‌యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉన్నత విద్యను కొనసాగించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కళాశాలలకు సకాలంలో ఫీజులు చెల్లించే విధంగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, డీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.లింగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీకాంత్, కార్యదర్శులు బీఆర్.సాయికుమార్, ఏ.సురేష్, కె.సాయికిరణ్, వెంకటేష్, చెక్క సాయికుమార్, కె.గణేష్ తదితరులు పాల్గొన్నారు.






## వెల్లంకిలో మద్యపానాన్ని నిషేధిస్తూ తీర్మానం

**రామన్నపేట, ఆగస్టు 31 (జనంసాక్షి):**
రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామాన్ని సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా మార్చే దిశగా గ్రామ పంచాయతీ కీలక అడుగు వేసింది. గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం, అఖిలపక్ష నాయకులు, మహిళా సంఘాలు కలిసి బెల్ట్ షాపుల నిర్మూలనపై గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సెప్టెంబర్ 1 నుండి వెల్లంకి గ్రామ పరిధిలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయం పూర్తిగా నిషేధం అని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ నిబంధనను అతిక్రమించి ఎవరైనా మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అఖిలపక్ష నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు పల్‌రెడ్డి ఫౌండేషన్ అండ

### 8వ తరగతి విద్యార్థులకు NMMS పుస్తకాల పంపిణీ




**తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 31 (జనంసాక్షి):**
పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఔఓఓా పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్‌రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ పల్‌రెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ, పేద, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యాపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో పల్‌రెడ్డి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. విద్యార్థులు ఔఓఓా పుస్తకాలను సద్వినియోగం చేసుకొని, కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, 8వ తరగతి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లాడి సత్యనారాయణ గౌడ్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**సూర్యాపేట (జనంసాక్షి):**
గత 24 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా, పేద విద్యార్థులకు అందిస్తున్న సహాయ సహకారాలు, సామాజిక సేవలకు గాను ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి అకాడమీ ఆధ్వర్యంలో సోషల్ సర్వీస్ లో తనకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసినట్లు సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనకు గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. 2002వ సంవత్సరంలో ఉపాధ్యాయునిగా విధుల్లో చేరానని, ప్రస్తుతం పెన్ పహాడ్ మండలం గూడెపుకుంట తండాలోని ప్రాథమిక పాఠశాల లో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిఆర్టీయు టిఎస్ ఉపాధ్యాయ సంఘం అసోసియేట్ అధ్యక్షులుగా కూడా కొనసాగుతున్నట్లు తెలిపారు. అల్లాడి సత్యనారాయణ గౌడ్ కుడాక్టరేట్ రావడం పట్ల పెన్ పహాడ్ ఎంఈఓ ఎన్.రవి, పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు నల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సంధ్యాల వినోద్, పెన్ పహాడ్ మండల కార్యవర్గ సభ్యులు, పిఆర్టీయు టిఎస్ రాష్ట్ర, జిల్లా, మండల భాద్యులు, ఉపాధ్యాయులు, బిసిటీయు రాష్ట్ర అధ్యక్షుడు, గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామమూర్తి గౌడ్, గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్, అల్లాడి పద్మావతి,శ్రీజ,రామ్ చరణ్, పానుగోతు యాదగిరి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



# రీ-సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్

### ఐ.డీ.ఓ.సీ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో తాహసిల్దార్లు, సర్వేయర్లతో సమీక్షా సమావేశం

**కొత్తగూడెం క్రైమ్ ,ఆగస్టు31 (జనం సాక్షి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూ రీ – సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం జిల్లాలోని ఐ.డి.ఓ.సీ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,డీ.ఆర్.ఓ పద్మావతి,సర్వే ల్యాండ్ రికార్డ్ ఎ.డి. శ్రీనివాస్ లతో కలిసి మండల తాహసిల్దార్లు, సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూములకు సంబంధించి పాత రికార్డుల పైనే ఇప్పటికీ ఆధారపడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంను తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని , భూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగా రీ–సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ సర్వే అండ్ బౌండరీ చట్టం ప్రకారం రీ – సర్వే నిర్వహించడం జరుగుతుందని, చట్టం గురించి అవగాహన కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని తాహసిల్దార్లను ఆదేశించారు ఎనిమిది నియంత్రణ దశలలో ఈ సర్వే జరుగు తుందని, చట్టబద్ధత, సంబంధిత అంశాలపై అవ గాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి తాహా సిల్దార్, సర్వేయర్ల నుంచి ఇప్పటివరకు సర్వే జరిగిన వివరాలను నివేదిక అడిగి తెలుసు కున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి వాటిని త్వరితగతిన చర్యలు చేపట్టాలని తహసీల్దార్ లను ఆదేశించారు. గ్రామసభల ద్వారా పట్టదారులకు సమాచారం అందించాలని, మొదట గ్రామసభ నిర్వహించి సంబంధిత ప్రజలకు సమాచారం అందించి గ్రామ సరిహద్దును నిర్ణయించాలని, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, అటవీ సంబంధిత భూములను సాధా రణ సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జి.పి.ఓ.ల ఆధ్వర్యంలో గుర్తించాలని తెలిపారు.తదుపరి సర్వే బృందంతో పాటు రెవెన్యూ బృందాలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం, సర్వే సమయంలో ఖచ్చితంగా ఫీల్డ్ రిజిస్టర్ నిర్వహించాలని, తద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కరణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతి బృందం లక్ష్యానికి అనుగుణంగా సర్వే పనులను పూర్తి చేయాలని, అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. సర్వే, కొ– రిలేషన్ స్టేట్మెంట్ తయారీ తో పాటు నోటీసుల జారీ ప్రక్రియను ఏకకాలంలో చేపట్టా లని, రైతులకు నోటీసులు సకాలంలో అంద జేయాలని, రీ – సర్వే ప్రక్రియపై రైతులలో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల హద్దుల నిర్ధారణకు సంబంధించిన సమాచారం సర్పంచులు, రైతులకు అందించాలని, రీ – సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం తీసుకుని పారదర్శ కంగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. రీ – సర్వేకు సంబంధించి ఫారాలు అందుబాటులో ఉన్నాయని, నిబంధనల ప్రకారం సక్రమంగా పూర్తి చేసి రికార్డులను సిద్ధం చేయాలని సూచించారు. రీ–సర్వే పనులపై తహసిల్దార్లు ప్రత్యేక చొరవ చూపి క్షేత్రస్థాయిలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. జి.పి.ఓ.లు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి, రీ – సర్వేకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తహసిల్దార్ కార్యాలయాలలో సీలింగ్ డిక్లరేషన్ను పరిశీలించి, నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అదేవిధంగా భూభారతి దరఖాస్తులలో భూమి విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డులతో సరిపోల్చిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని తహసీల్దార్ లకు సూచనలు చేశారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణీ దరఖాస్తుల వంద శాతం పరిష్కరాం అయ్యేలా పనిచేయాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆ దిశగా మండల ఎంపీడీవోలు సహకారంతో తాహసిల్దార్లు పనిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్నీ మండల తహసిల్దార్లు,సర్వేయర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం : జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి జిల్లాలోని 22 మండలాల ఎంపీడీవోలతో సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అంకిత్ ఇందిరమ్మ గృహాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, నిలిచిపోయిన నిర్మాణాలు, స్లాబ్ దశలోనే ఆగిన నిర్మాణాలపై ఎంపీడీవోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలని, ఎటువంటి సాంకేతిక సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీ.ఈ.వో నాగలక్ష్మి,డీ.పీ.ఓ అనూష, హౌసింగ్ పీడీ సవయ్ రామ్, వివిధ మండలాల ఎంపీడీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్మిస్తున్న నాలా, చర్చి నిర్మాణాలను అడ్డుకున్న అధికారులు




**మాడుగుల పల్లి ఆగస్టు 31 ( జనం సాక్షి ):**

నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం మాచనపల్లి గ్రామంలో ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా చేపడుతున్న చర్చి నిర్మాణ పనులను సోమవారం రెవెన్యూ, పంచాయతీ అధికారులు అడ్డుకుని నిలిపివేశారు.స్థానిక వివరాల ప్రకారం మాచనపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా, ముందస్తు అనుమతులు లేకుండా నాలా చర్చి నిర్మాణాలు చేపడుతున్నట్లు అధికారులకు సమాచారం అందింది దీంతో స్పందించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్, జీపీఓ సతీష్ తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా పంచాయతీ రెవెన్యూ శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని గుర్తించి, పనులను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు స్థానిక నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా నిర్మాణాలు కొనసాగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను అధికారులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట (జనంసాక్షి):**

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే లో ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కె.నరసింహ స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి వచ్చిన అర్జీలను తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ కు పంపడం జరిగిందన్నారు.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ప్రజా సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.



# అంగన్వాడీ పోస్టులకు సెప్టెంబర్ 3న ఇంటర్వ్యూలు

## అభ్యర్థులు నిర్ణీత సమయానికి ఆర్డీవో కార్యాలయానికి హాజరుకావాలి: సీడీపీవో విజయలక్ష్మి

**పెద్దవూర, ఆగస్టు 31 (జనంసాక్షి):**

అనుముల సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్, హెల్పర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ముమ్మరమైంది. ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 17 అంగన్వాడీ టీచర్, 12 అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 3న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు హాలియా సీడీపీవో విజయలక్ష్మి తెలిపారు.ఈ ఇంటర్వ్యూలు మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అర్హత సాధించిన అభ్యర్థులకు ఇప్పటికే పిలుపు లేఖల ద్వారా సమాచారం అందిస్తున్నామని తెలిపారు.పిలుపు లేఖలు అందుకున్న అభ్యర్థులు అందులో సూచించిన వివరాలను సరిచూసుకొని, నిర్ణీత సమయానికి తమ అన్ని అసలు ధ్రువపత్రాలతో మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయానికి హాజరు కావాలని సీడీపీవో విజయలక్ష్మి సూచించారు.

# విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్, హెచ్ ఎం భూక్య సక్రునాయక్

**పెన్ పహాడ్, ఆగస్టు 31 (జనంసాక్షి) :**

విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని గ్రామ సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం ప్రాథమిక పాఠశాలలో 43 మంది బాల బాలికలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కర్తవ్యం గా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నెమ్మాని సందీప్, ఉపాధ్యాయులు ఎస్ బిక్షమయ్య. ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్స్ట్రక్టర్ లు పి సుధా, ఐ రాజేశ్వరి, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## ఎంపీడీవో జలంధర్ రెడ్డి

**వలిగొండ, ఆగస్టు 31 (జనంసాక్షి)**



మండల స్థాయి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక ఎంపిడిఓ నోడల్ అధికారి జలంధర్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావాణిలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారని, బాధితుల నుండి వచ్చిన 6 ధరకాస్తులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అంజనీదేవి,ఎం ఈ ఓ భాస్కర్, వైద్యాధికారి జ్యోతి, ఏ ఈ లు సందీప్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామంలో శిరీష కు అంత్యక్రియలు

## శిరీష పాడే మోసిన ఎమ్మెల్యే జారే

శిరీష మృతికి కారణమైన నిందితుడిని వెంటనే పోలీసులు అరెస్టు చేశారని ఈ హత్యలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందని అంశాలపై పోలీసులు విచారణ నిర్వహిస్తున్నారని ఈ మధ్యలో పాల్గొన్న వారందరిపై తప్పకుండా చర్యలు ఉంటాయని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు,మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు శిరీష భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఈ అంత్యక్రియల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జహీరుద్దీన్, ములకలపల్లి,దమ్మపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు బత్తుల అంజి,పైడి వెంకటేశ్వరరావు,తాండ్ర ప్రభాకర్ రావు,సర్పంచులు కుంజా రవి, కుంజా వినోద్ మాజీ సర్పంచి కారం సుధీర్, ఆదివాసీ నాయకులు ఊకె రవి, కట్రం స్వామి,సోయం వీరభద్రం, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,నిమ్మల మధు తదితరులు పాల్గొన్నారు.పాల్వంచ సీఐ సతీష్ పర్యవేక్షణలో స్థానిక ఎస్.ఐ మధు ప్రసాద్ బందోబస్తు నిర్వహించారు.